18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 20 నవంబర్ 2024 | పేజీలు 16





సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా
# అప్రమత్తంగా ఉండండి
జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సెల్ ఫోన్ వినియోగించే ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు, ఉద్యోగులు, ఉన్నత హోదాలలో ఉన్న వారు సైతం సైబర్ నేరగాళ్ల వల లో చిక్కుతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసా లు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబల కడం, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్... ఇలా ఎన్నో రకాల మోసాలకు సైబర్ నేరగాళ్లు ఒడిగడతారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల గురించి యువత కుటుం బంలోని వారికి, ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు.

03

కబ్జాకోరులకే కొమ్ము కాస్తున్న కొందరు ఖాకీలు

న్యాయం కోసం బాధిత కుటుంబం ఎదురుచూపులు

ఇది ఆమిదాలకుంట లో ఓ రైతు కుటుంబానికి జరిగిన అన్యాయం..




అత్యున్నత న్యాయస్థానపు తీర్పును సైతం కొందరు మన ఖాకీలు బేఖాతరు చేస్తున్నారు. వారు చేస్తున్నది తప్పని తెలిసినా, అక్రమ సంపాదన కోసం భూ కబ్జాకోరులకు వంత పాడుతున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గం సికేపల్లి మండలం ఆమిదాల కుంట గ్రామంలో భూమిపై సర్వహక్కులు ఉన్న లబ్ధిదారులకు అండగా ఉండాల్సిన కొందరు పోలీసులు తప్పుడు ధృవీకరణ పత్రాలతో భూమిని కబ్జా చేసిన కబ్జాదారులకు అండగా నిలిచిన ఓ సంఘటన ఇలా వెలుగు చూసింది.

చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్


బాధితులు లింగారెడ్డి నారాయణరెడ్డి

# కోర్టు తీర్పు.. బేఖాతర్!!

ఆ వివరాలను ఒక్కసారి పరిశీలిస్తే...

గ్రీవెన్స్ లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పత్రం

పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తి కావడంతో నారమ్మ అనే వృద్ధురాలు పేరు మీద ఉన్న భూమిని ఆమెకు కుమారులు లేకపోవడంతో ఆమె అల్లుడైన తిప్పారెడ్డి వారి కుమారులు లింగారెడ్డి నారాయణరెడ్డి పేరుపై భూమిని రాసిచ్చింది. వీటికి సంబంధించి 1997లో వారికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను కూడా సిద్ధం చేసి భూమిని వారికి అందజేసింది. సికేపల్లి మండలంలోని ఆమీదాలకుంట సర్వే నంబర్ 502 ఒకటవ లెటర్, రెండవ లెటర్ ఆధారంగా భూమిని వారికి అందించారు. ఈ భూమిపై సర్వహక్కులు ఉన్న నేపథ్యంలో 2014 వరకు కూడా లబ్ధిదారులైన లింగారెడ్డి నారాయణ రెడ్డి తమ భూములను సాగు చేసుకున్నారు. అయితే భూమికి సంబంధించి దాయాదులైన చంద్రాయుడు కుమారులైన చిన్న నంజప్ప, చెన్నారెడ్డి ల సదరు భూమిపై కన్ను పడిందనీ, భూమికి సంబంధించి తాము కూడా హక్కుదా రులమని అప్పటివరకు కనీసం ఆ భూమికి తమకు ఎలాంటి సంబంధం లేదని తెలుసుకున్న వారు 2014లో భూమికి సంబంధించి తమకు హక్కు ఉందని తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టించారనీ సమాచారం.

03



కుటుంబ జీవితంలో మహిళల భాగస్వామ్యం
# అమోఘం
తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద

పుట్టపర్తి మేజర్ న్యూస్: సామాజిక సంస్కరణలు మరియు కుటుంబ జీవితంలో మహిళల భాగస్వామ్యం అమోఘం అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి బాబా 99వ జయంతి వేడుకలలో భాగంగా మంగళవారం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో అంతర్జాతీయ మహిళా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చే సిన తెలంగాణ హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద మాట్లాడుతూ సమాజంలో మహిళల భాగస్వామ్యంపై ఆమె సుదీర్ఘంగా వివరించారు. సత్య సాయి బాబా బోధనలను ప్రస్తావిస్తూ సాధికారత అనేది వ్యక్తితో మొదలై సమాజానికి విస్తరిస్తుం దని చెప్పారు. విజయలక్ష్మి పండిట్, ప్రతిభ పాటిల్, ద్రౌపది ముర్ము వంటి దిగ్గజ మహిళా నాయకుల గురించి, వారి ధైర్యం నాయకత్వం గురించి వివరించారు.

మిగతా 02 ▸▸

# ఎస్పీ జగదీష్ మార్క్..

తాడిపత్రి సబ్ డివిజన్ ప్రక్షాళన దిశగా అడుగులు...


C.No.???/SB.XIV/2024
O/o Supdt. of Police, Ananthapuramu, Dt.19.11.2024.

MEMO

Sub : Police – Ananthapuramu – Reporting of ASI/HCs/PCs/HG in DAR, Ananthapuramu – Compliance – Reg.

The following ASI/HCs/PCs/HG have been instructed to report in District Armed Reserve, Ananthapuramu, on today i.e 19.11.2024.

| Sl.No | PS | Rank & Genl. | Name |
|---|---|---|---|
| 1. | ATP I Town | PC.1538 | P.Narasimhulu |
| 2. | ATP I Town | PC.1077 | G.Ashok |
| 3. | Rapthadu | PC.1066 | Manohar Reddy (DO at Tadipatri town attached to Rapthadu) |
| 4. | B.K.Samudram PS | HC.415 | Jonson (Attached Peddapappur PS) |
| 5. | Peddapappuru PS | HC.1699 | Ashok Kumar |
| 6. | Peddapappuru PS | PC.2572 | R.Sreenivasa Reddy |
| 7. | Peddavadugur PS | HG.721 | Lokeswar Reddy |
| 8. | Tadipatri Town PS | PC.3109 | A.Pavan Kumar |
| 9. | Tadipatri Rural PS | HC.570 | Chand Basha (DSP Office TDP) |
| 10. | Tadipatri Rural PS | HC.39 | Mallikarjuna |
| 11. | Tadipatri Rural PS | PC.1110 | R.Prasad Naik |
| 12. | Yadiki PS | PC.2891 | K.Vijay Kumar |
| 13. | Kalyanadurgam UPS | ASI.1895 | A.Rajasekhar |
| 14. | Kundurpi PS | PC.1167 | Mujbul Rehman |
| 15. | Kundurpi PS | PC.2163 | Suresh Babu |

The Addl.SP (AR), Ananthapuramu, is requested to inform this office the date and time of their reporting in District Armed Reserve, Ananthapuramu, for record.

Supdt. of Police, Ananthapuramu.

To :-
The Addl.SP (AR), Ananthapuramu.

జిల్లా ఎస్పీ జారీ చేసిన ఉత్తర్వులు

ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు విఆర్‌కు

త్వరలో మరింత మందిపై కఠిన చర్యలకు ఆస్కారం...

వైసిపి వాసనలు ఉంటే అంతే సంగతులు..

02

అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తనదైన శైలిలో నిక్కచ్చి అధికారిగా ప్రజా మన్ననలు పొందుతున్నారు. క్రైమ్ రేట్ నియంత్రణలో భాగంగా ప్రతిరోజు

# అపార్‌లో ఆధార్ అవరోధాలు అధిగమిస్తాం..

- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు..
- జిల్లా కలెక్టరేట్ లో డిజిటల్ అసిస్టెంట్లకు సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ లతో అవగాహన తరగతులు..
- విద్యార్థులు తల్లిదండ్రులు ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.. డి ఈ ఓ ప్రసాద్ బాబు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వన్ నేషన్.. వన్ స్టూడెంట్ ఐడి గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అపార్ గుర్తింపు కార్డును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాయి. అయితే.. అపార్ కార్డు నమోదు లో ఆధార్ అవరోధాలు పెద్ద అడ్డంకిగా మారాయి. దీనిపై ప్రత్యేక దృష్టి సాధించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకున్నారు. షెడ్యూల్ వారిగా పాఠశాలల్లో ఆధార్ శిబిరాలు నిర్వహించేందుకు సంకల్పించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సూచించారు.


అపార్ లో అవరోధాలు అధిగమిస్తాం.. జిల్లా కలెక్టరేట్ లో డిజిటల్ అసిస్టెంట్లకు సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ లతో అవగాహన తరగతులు.. డిఇఓ ప్రసాద్ బాబు..

అపార్ నమోదులో ఆధార్ ప్రధాన అవరోధంగా ఉంది. అయితే.. ఈ అవరోధాలను అధిగమించేందుకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డిఇఓ ప్రసాద్ బాబు తెలిపారు. అందులో భాగంగా జిల్లా కలెక్టరేట్లో సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ లు రమణారెడ్డి, రాజ ఆధ్వర్యంలో అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం అనంతపురం డివిజన్‌లోని

04



# మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్ : వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కార్యక్ర మాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డబ్ల్యుఎస్ఎం (డిస్ట్రక్ట్ వాటర్ శానిటేషన్ మిషన్) జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోజరిగింది. కమిటీకి కన్వీనర్గా ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ వ్యవహరించగా మరో 10 శాఖల జిల్లా అధికారులు కమిటీలో సభ్యులుగా ఉన్నట్లు కలెక్టర్ ప్రకటిం చారు. కొళాయి కనెక్షన్ లతో స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటి కి అందించడమే లక్ష్యమన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కమిటీదేనని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడం, వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం పకడ్బందీగా అమలయ్యే లా చూడాల్సిన బాధ్యత కమిటీపై ఉందన్నారు. వ్యక్తిగత, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలలో అధికారులు లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.

మిగతా 02 ▸▸

## కాలువపై రోడ్డు నిర్మాణం కోసం అధికారుల పరిశీలన



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువు ఆయకట్టు కింద జిల్లా అధికారుల ఆదేశాల మేర కు రహదారి నిర్మాణం కోసం పరిశీలించినట్లు వీఆర్వో తాతయ్య తెలియజేశారు. శింగనమల వీఆర్వో,గ్రామ సర్వేయర్, ఆయకట్టు రైతుల ఆధ్వర్యంలో టెక్కె ప్రాంతంను పరిశీలించారు. చిన్న కాలువ శివాలయం ఓని మార్గంలో టెక్కె వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి చర్యలు చేపడుతున్నట్లు వారు తెలియజేశారు. చిన్నకాలువ, పెద్దకాలువ, పుంజుకాలువ,శివపురం కాలువ,తూము నుండి కాలువ పై చివరి వరకు మట్టి రోడ్డు నిర్మాణం కోసం పరిశీలన చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిలాన్ సాబ్, బాలకృష్ణ,గోపాల్ రెడ్డి,వెంకట నారాయణ, శేఖరా, గోపాల్ ,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

### 57వ గ్రంథాలయ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో

## మహిళా దినోత్సవం



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు మంగళవారం 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ , ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినాన్ని పురస్క రించుకొని మహిళా దినోత్సవం నిర్వహించ డమైనది అని గ్రంధాల అధికారి శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ మరియు ఝాన్సీలక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు తిలోత్తమ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి అని మన దేశం స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేశారని, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు తిలోత్తమ గ్రంథాలయ పాఠకులు విద్యార్థినిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ జీవితంలో మహిళల భాగస్వామ్యం అమోఘం

▸▸ మొదటి పేజీ తరువాయి

స్త్రీలు తమ బాహ్య రూపాలతో కాకుండా తమ పనితో తమను తాము గుర్తుంచుకోవాలని, ప్రతిరోజు దైవ ప్రార్ధనతో ప్రారంభించాలన్నారు. అంతకు మునుపు అనంతపురం క్యాంపస్ మాజీ డైరెక్టర్ రాజేశ్వరి పటేల్ మాట్లాడుతూ మహిళలు సౌమ్యత మరియు ధైర్య సాహసాలు రెండింటిని కలిగి ఉంటారని, ప్రపంచంలో పరివర్తనకు శక్తివంతమైన శక్తి మహిళా అని ఆమె పేర్కొన్నారు. అంతకుమునుపు పుట్టపర్తిలోని ప్రైమరీ, ఈశ్వర మ్మ ఉన్నత పాఠశాల విద్యార్థినులు, అనంతపురం క్యాంపస్ విద్యార్థినిలు కవాతు నిర్వహించారు.

## మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలు అవగాహన కల్పించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. డిపిఓ ఆధ్వర్యంలో ఒక కమిటీ నియమించాలనినవంబర్ 19 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ 5 నుంచి 9వ తేదీ వరకు పరిశు భ్రమైన మరుగుదొడ్లను గుర్తించి నిర్వహణ, పర్యవేక్షణపై అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఆయా అంగన్వాడి కేంద్రాలు సందర్శించినప్పుడు ఎక్కడ మరుగుదొడ్లు లేవని నాకు ఫిర్యాదులు అందకూడదని తెలిపారు. అన్ని గ్రామాల్లో స్వచ్ఛ భారత్ మిషన్ హరితహారం కోసం ర్యాలీ నిర్వహించాలి. రోజువారీ నివేదికను డిపిఓ ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఈ మాట్లాడుతూనవంబర్ 19 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ 5 నుంచి 9వ తేదీ వరకు పరిశుభ్రమైన మరుగుదొడ్లను గుర్తించి నిర్వహణ, పర్యవేక్షణపై అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పారిశుద్ధ కార్మికులు లబ్ధిదారులు శంకరమ్మ, లక్ష్మీదేవి, సుకన్య లకు ఐహెచ్ హెచ్ఎల్ మంజూరు లేఖలు పంపిణీ చేశారు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడిన, ప్రోత్సహించినా రెండేళ్ల జైలు శిక్ష తో పాటు లక్ష రూపాయల జరిమానా తప్పదని హెల్త్ ఎడిటర్ ఎస్ .ఎం డి షఫీ, హెల్త్ సూపర్వైజర్ శేఖర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం, బాల్య వివాహాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని నిర్ధారించుకుని భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, ఇది శిక్షార్హమైన నేరమని గుర్తు చేశారు. బాల వివాహాలు వలన కలిగే దుష్ప్రభావాలను వివరించారు. చిన్న వయసులో వివాహాలు చేసుకుంటే వారు చదువులకు దూరమై వారి బంగారు భవిష్యత్తు అంధకారమవుతుందని తెలిపారు. శారీరకంగా, మానసిక ఎదుగుదల లేకపోవడంతో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని సూచించారు. నిర్ణయాధికారం లేకపోవడంతో ఇతరులపై ఆధారపడే పరిస్థితులు దాపురిస్తాయన్నారు. విద్యార్థినిలు ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనూష, ఉన్నత పాఠశాల హెచ్ఎం వాలే నాయక్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశుగణన సర్వే వేగవంతం చేయాలి

- డివిజనల్ సంయుక్త సంచాలకులు డా వెంకటేశ్వర్లు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని హనిమిరెడ్డిపల్లి గ్రామంలో పశు గణన సర్వే కార్యక్రమాన్ని ఉరవకొండ డివిజనల్ సంయుక్త సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పశుగణన సర్వే వేగవంతం చేయాలని పశు సంపద, సంపద వివరాలు సేకరించడం ద్వారా ప్రభుత్వానికి వివిధ పథకాల రూపకల్పన సులభం అవుతుందని, కావున పశు సంవర్తక శాఖ సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పశువులు వివరాలను పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి నివేదిక అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, పశుసంవర్ధక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుడి గ్రామంలో సిసి రోడ్డుకు భూమి పూజ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో ఎస్సీ కాలనీ నందు సిసి రోడ్డుకు మంగళవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రావ్య స్రవంతి అధికారులు పంచాయతీరాజ్ ఏఈ పరుశురాం, వర్క్ ఇన్స్పెక్టర్ రంగన్న పాల్గొని ఎస్సీ కాలనీలో తొమ్మిది లక్షల 30 వేలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు పంచాయతీ కార్యదర్శి శమంతకమని భూమి పూజ చేసి రోడ్డు పనులు మొదలుపెట్టారు. అనంతరం తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తామని చెప్పిన విధంగా సిమెంట్ రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ స్టోర్ డీలర్ ఎర్రిస్వామి, రాజన్న, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే ఆలయాల అభివృద్ధి సాధ్యం.. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**నార్పల(శింగనమల)మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పురాతన దేవాలయాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్పల మండలం బి. పప్పూరు గ్రామంలోని పురాతన ఈశ్వర స్వామి దేవాలయం నకు ఎండోమెంట్ ద్వారా నిధులు మంజూరు చేయించినట్లు తెలియజేశారు. ఆలయ అభ్విద్ధికి కోసం 97,41,352 రూపాయల నిధులు మంజూ రు అయినట్లు తెలియజేశారు. నిధులు మంజూరు చేసి గుడి అభివృద్ధికి సహకరించిన దేవాదాయశాఖ మంత్రికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిధులు మంజూరు చేయించి దేవాలయ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి బి.పప్పూరు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డీసీఈబి కార్యదర్శిగా గంధం శ్రీనివాసులు...

### డీఈవో ప్రసాద్ బాబు కు పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంత పురం జిల్లా డీసీఈబి నూతన కార్యదర్శిగా కళ్యాణదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు నియమితుల య్యారు. మంగళవారం ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. డీసీఈబి కార్యదర్శిగా మెరుగైన సేవలు అందించి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ ప్రసాద్ బాబు నూతన డీసీఈబి కార్యదర్శి శ్రీనివాసులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# ఎస్పీ జగదీష్ మార్క్..


MEMO

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎన్ఫోర్స్మెంట్ దాడులు నిర్వహిస్తూనే.. మరోవైపు సొంత శాఖలోని బ్లాక్ షీప్స్ భరతం పడుతున్నారు. రాష్ట్రంలోనే పోలీస్ శాఖలో అత్యంత సున్నితమైన సబ్ డివిజన్ లలో ప్రథమ వరసలో నిలిచే తాడిపత్రి సబ్ డివిజన్ పై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సాధించారు.

### వైసిపి వాసనలు వీడకపోతే అంతే సంగతులు..

అనంతపురం జిల్లా కేంద్రంలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో ఈనెల 5వ తేదీన డి.ఎస్.పి ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి హెూం మంత్రి అనిత విచ్చేసిన విషయం విధితమే. అంతకు ముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలీస్ శాఖలో వైసిపి వాసనలు పోవడం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 5వ తేదీనే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జెసి ప్రభాకర్ రెడ్డి పోలీస్ శాఖ కు సంబంధించి ఇచ్చిన పత్రికా ప్రకటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంతో పాటు చర్చనీయాంశమైంది. ఇదే క్రమంలో తాడిపత్రి సబ్ డివిజన్ లో జరుగుతున్న వ్యవహారాలను నిశితంగా నిఘ ఉంచిన జిల్లా ఎస్పీ జగదీష్ చర్యలకు ఉపక్రమించారు. సబ్ డివిజన్ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా పాతుకుపోయి మట్కా, గ్యాంబ్లింగ్, స్టోర్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలకు వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి ని ఏమాత్రం ఉపేక్షించకుండా విఆర్ కు తరలించారు. ఆ విధంగా వి ఆర్ కు తరలించిన వారిలో తాడిపత్రి పట్టణం కానిస్టేబుల్ పవన్ కుమార్, రామాంజి, పెద్దపప్పూరు హెడ్ కానిస్టేబుల్ అశోక్, కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, తాడిపత్రి రూరల్ హెడ్ కానిస్టేబుల్ చాంద్బాషా, మల్లికార్జున, కానిస్టేబుల్ ప్రసాద్ నాయక్, యాడికి కానిస్టేబుల్ విజయ్, పెద్దవడుగూరు హెూమ్ గార్డ్ లోకేశ్వర్ రెడ్డి ఉన్నారు. అదేవిధంగా కళ్యాణ్ దుర్గం సబ్ డివిజన్ కుందుర్పి లో విధులు నిర్వర్తించాల్సిన నూరుల్లా పుట్లూరుకే పరిమితం కావడంతో తిరిగి కుందుర్పికి పంపించారు.

### త్వరలోనే ఇంకొందరిపై చర్యలకు ఆస్కారం..

తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో పెద్ద సంఖ్యలో సిబ్బంది పాతుకుపోయారు. బదిలీలు జరిగే ప్రక్రియలో ఈ సబ్ డివిజన్ పరిధిలోనే స్టేషన్ లు మారుతూ సంవత్సరాల తరబడి ఇక్కడే తిష్ట వేసిన వారు అనేకమంది ఉన్నారు. తాజాగా 9 మందిని వి.ఆర్ కు పంపించిన జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జగదీష్ త్వరలోనే ఇంకొందరి పై చర్యలకు ఉపక్రమించే అవకాశాలు ఉన్నట్లు పోలీసు వర్గాల నుండి సమాచారం అందుతోంది. వైసిపి వాసనలు ఉన్నా.. అవినీతి ఆరోపణలు వచ్చినా.. జిల్లా ఎస్పీ జగదీష్ ఏమాత్రం ఉపేక్షించే పరిస్థితిలో లేరని తాజా పరిణామాలు స్పష్టం చేస్తుండడం గమనార్హం.

# ఎన్డీఏ పాలనలో అభివృద్ధి పనులకు మహర్దశ

**పట్టణంలో రోడ్డు నిర్మాణ పనులకు రూ.కోటి90లక్షల ఉపాధి నిధులు మంజూరు : నిధులు మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ధన్యవాదములు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ పాలలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు మహర్దశ కల్పిస్తున్నట్లు తెదేపా పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద తెలిపారు. పట్టణంలోని పదవ వార్డు ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద మంజూరైన రూ 4.5 లక్షల ఉపాధి నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణాలకు స్థానిక పార్టీ నాయకులు భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. రోడ్డు నిర్మాణ పనులకు రూ కోటి 90 లక్షల నిధులు మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు స్థానిక పార్టీ నాయకులు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులపై రాష్ట్ర మంత్రి కేశవ్ ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ప్రతి కాలనీలో రూ లక్షల్లో నిధులు వెచ్చించి సిమెంటు రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. పట్టణంలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తన వంతు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెదేపా నాయకులు గుర్తు చేశారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా, సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారు ముష్టూర్ భాషా కు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామాంజనేయులు, తెదేపా నాయకులు పల్లా నరసింహులు, బూత్ కన్వీనర్లు బోయ జగన్నాథ్, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, బెస్త రమేష్, నిమ్మల ప్రసాద్, డోనపర్తి ప్రతాప్, జియో అనిల్ కుమార్, స్థానిక తెదేపా శ్రేణులు బండా హరినాథ్, తిరుమలయ్య, పుల్లా ప్రకాష్, బుడబుక్కల గోపాల్, దావూద్, దేవి హరి, మృత్యుంజయ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండండి

**మొదటి పేజీ తరువాయి**

బ్యాంకు ఖాతాలకు స్ట్రాంగ్ పాస్ వర్డ్ లను సెట్ చేసుకోని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే సంఘటన జరిగిన వెంటనే బాధితులు 1930 నెంబర్ కి డయల్ చేసి సమాచారం అందించడం లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలన్నారు. గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 482 కేసులు నమోదు చేశారు. రూ. 1,29,175/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 70 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 103 మందిని తనిఖీలు చేసి ఒకరిని పోలీసు స్టేషన్లకు తరలించారు. రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 179 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండండి

**సిఐ శివరాముడు**



**కూడేరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని కూడేరు పోలీస్ స్టేషన్ యందు దుకాణదారుల యాజమాన్యులతో సమావేశం మంగళవారం పోలీస్‌స్టేషన్ నందు సిఐ శివరాముడు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాలలో కూడేరు టౌన్ యందు దొంగతనాలు చోరీలు జరగకుండా, ప్రతి ఒక్కరూ దుకాణాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని మండల వ్యాప్తంగా గ్రామాలలో కూడా మైన్ బజార్లలో సీసీ కెమెరా లు అమర్చుకోవాలని దుకాణదారులకు తగు సూచనలు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సెల్ ఫోన్ వినియోగించే ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు, ఉద్యోగులు, ఉన్నత హోదాలలో ఉన్న వారు సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ ఇలా ఎన్నో రకాల మోసాలకు సైబర్ నేరగాళ్లు ఒడిగడతారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల గురించి యువత కుటుంబంలోని వారికి, ఇతరులకు అవగాహన కల్పించాలని దుకాణ, హోటల్ యాజమాన్యాన్ని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ కలిసి గ్రామంలో దొంగతనాలు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా మన గ్రామాలను మనమే రక్షించుకోవాలని, ప్రతి ఒక్కరూ గ్రామములు సీసీ కెమెరాలు అమర్చుకోవడానికి కృషి చేయవలసిందిగా మండల ప్రజలను ఆయన కోరారు.

# కోర్టు తీర్పు.. ఖాకీలు బేఖాతర్!!

**మొదటి పేజీ తరువాయి**





తాము కూడా తమ పూర్వి కులు నుంచి భూమిని సాగు చేసుకుం టున్నా మని మా దాయదులైన వారు కూడా ఏ రోజు భూమికి సంబంధించి అడ్డంకి చెప్పలేదనీ, ఒక్కసారిగా 2014లో భూమిపై హక్కులు ఉన్నాయంటూ భూమిని వదిలి వెళ్లాలని ఆజ్ఞాపించారు.. కాదు కాదు.. ఏకంగా నిజమైన భూ యాజమాన్యాలు అక్కడ నుండి పంపించేలా అన్ని ప్రయత్నాలు చేశారు.

**భూ యాజమానులకు అనుకూలంగా 2014లో కోర్టు తీర్పు**

భూమికి సంబంధించిన అన్ని దస్తావేజులను ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన నేపథ్యంలో భూమిపై సర్వహక్కులు తిప్పారెడ్డి లింగారెడ్డి నారాయణ రెడ్డిలకు సంబంధించినదేనంటూ ప్రత్యర్థుల పన్నాగాన్ని తిప్పికొట్టింది కోర్టు. వారి కేసును డిస్మిస్ కూడా చేసింది. దీంతో వారు ఆపిల్‌కు వెళ్తామని అక్కడి నుంచి వెళ్ళిపోయారు. ఊహ తెలిసినప్పటి నుంచి 2017 వరకు కూడా సాగులోనే ఉన్నాము అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశానికి సంబంధించి కోర్టులో వాదనలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఏడాది నవంబర్ 4వ తేదీన తమ దాయాదులైన చంద్రాయుడు కుమారుడు చిన్ననంజప్ప, చెన్నారెడ్డి వారి కుమారులు చెన్నారెడ్డి శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి మాధవరెడ్డి చెన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి లు స్థానిక ఓ సబ్ ఇన్స్పెక్టర్ సహకారంతో తమ భూమిపై జెసిబితో దున్ని దౌర్జన్యం చేస్తున్నారనీ బాధితులు "మేజర్ న్యూస్" వద్ద విలపించారు. ఈ అంశానికి సంబంధించి సదరు భూమికి సంబంధించి సర్వహక్కులు తమకు ఉన్నాయని తమ గోడును వెళ్ళ చెప్పేందుకు వెళ్ళగా కనీసం తమకు మాట్లాడేందుకు కూడా అవకాశం కల్పించకుండా ఇబ్బందులకు గురి చేశారనీ, సర్వహక్కులు తమవి అయిన ప్పటికీ దౌర్జన్యంతో ఓ పోలీసు అధికారి అండదండలతో ఇలాంటి వ్యవహారానికి వారు తెర లేపారనీ కోర్టు తీర్పును కూడా ధిక్కరిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతూ తమ భూమి లోకి తమను వెళ్లకుండా చేస్తున్నారని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులు చొరవ చూపి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు ఆ బాధిత రైతు కుటుంబం.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో ఈ నెల 16వ తేదీన ఆటో ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఆరవ క్రాస్ కు చెందిన ఎర్రి స్వామి అనే వ్యక్తి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఆటో ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల కోసం బెంగళూరు తరలించారు. బెంగళూరు నుంచి తిరిగి అనంతపురం ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తుం డగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తేలుకాటుతో వివాహిత మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఆత్మకూరు మండలం వొడ్డుపల్లి గ్రామానికి చెందిన లలిత అనే వివాహిత తేలుకాటుకు గురై మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. తన ఇంటిలో పనిచేసుకుంటుండగా ఒక్కసారిగా ఆమెకు తేలుకాటుకు గురైంది. దీంతో ఆమెను హుటాహుటిన 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న నేపథ్యంలో ఆమె చికిత్స పొందుతూ అత్యవసర వైద్య విభాగంలో ఆమె మృతి చెందింది. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యాన శాఖ అమలు చేసే పథకాలపై ఆర్ఎస్కే సిబ్బందితో సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఆరిస్కే నందు ఉద్యాన శాఖ అమలు చేసే పథ కాలపై కళ్యాణదుర్గం, బెలుగుప్ప, బ్రహ్మసముద్రం ఆర్ఎస్కే సిబ్బందితో మంగళవారంసమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం కృష్ణ తేజ మాట్లాడుతూ, పెండింగ్ ఎస్సీ టార్గెట్స్, ఆర్కెవివై, ఆర్ఎబిఐ క్రాప్ ఇన్సూరెన్స్ సంబంధించి టమోటాకు ఒక ఎకరాకి రూ.1600లు చొప్పున ప్రీమియం చెల్లిస్తే పంట నష్టం జరిగినప్పుడు ఎకరాకి 32 వేలు మరియు మామిడికి ఎకరాకు రూ.1650లు ప్రీమియం చెల్లిస్తే పంట నష్టం జరిగినప్పుడు ఒక ఎకరాకు 33 వేలు బీమా వర్తిస్తుందని మరియు నర్సరీ రిజిస్ట్రేషన్స్ అండ్ లైసెన్స్, ఏపీఎంఐపీ తదితర వాటి గురించి ఆర్ఎస్కే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందులో మూడు మండలాల ఆర్ఎస్కే అధికారులు పాల్గొనడం జరిగింది.

# అనారోగ్యంతో ఉన్న శీనాను పరామర్శించిన మండల నేసే కుల సంఘం నాయకులు

**రూ.10వేలు ఆర్థిక సాయం అందజేత**

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని స్థానికుడైన శీన టైలర్ వృత్తితో జీవనం సాగిస్తూ ఉండేవాడు. పక్షవాతం వచ్చి అనారోగ్యానికి గురి కావడంతో కోడేరు మండలంలోని నేసే కుల సంఘం నాయకులు సోమవారం రాత్రి శీన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అతని యొక్క ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వారి యొక్క కుటుంబానికి ఆర్థిక సాయం కింద పదివేల రూపాయలు నగదును వారి కుటుంబానికి అందజేసి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనాకు పక్షవాతం రావడం చాలా దురదృష్టకరమని అతి చిన్న వయసులోనే అనారోగ్యానికి గురి కావడంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేసే కుల సంఘం మండల ప్రెసిడెంట్ నేసే శివప్రసాద్, నేసే వెంకటేశులు, నేసే నారాయణప్ప, నేసే చంద్రశేఖర్, నేసే ఏరి స్వామి, నేసే లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి - సీపీఐ



**కూడేరు, మేజర్ న్యూస్ :** అర్హులైన పేదలందరికి ఇంటిస్థలాలు ఇవ్వాలని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసీల్దార్‌కు సీపీఐ రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో అనేక మంది ఇళ్ల స్థలాలు, ఇళ్ళు లేక అద్దె ఇండ్లలో కాపురం చేస్తున్నారన్నారు. కూలీ పనుల కెళ్ళి జీవనం సాగించే కూలీలకు అద్దె చెల్లించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వెంటనే అర్హులను గుర్తించి ఇళ్ల స్థలాల ఇచ్చి ఇళ్ళు నిర్మించాలని, నిరుపేదలతో కలిసి వినిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంత వెంకట రెడ్డి, కాలని శాఖ కార్యదర్శి ధనరాజ్, నాయకులు ముత్యాలన్న, పద్మావతి, యెర్రెమ్మ, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జాతీయ సహకార వారోత్సవాలు..

### చైర్మన్ జేఎల్ మురళి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం లో 71 వ జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం చైర్మన్ జేఎల్ మురళీధర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు వ్యవస్థలో మహిళలు యువత పాత్ర అనే అంశంపై జిల్లా సహకార అధికారిని అరుణకుమారి ప్రసంగించారు. చైర్మన్ జె.ఎల్ మురళీధర్ మాట్లాడుతూ.. త్వరలో రాష్ట్ర స్థాయి సహకార సభను మంత్రి అచ్చం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహి స్తామని తెలిపారు. అనంతరం క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ట్రైనర్ శ్రీనివాసులు, సహకార విద్యాశాఖ అధికారి మురళీధర్, బ్యాంకు సీఈవో విజయ భాస్కర్, బ్యాంక్ వైస్ చైర్మన్ వెంకటాద్రి, పాలకవర్గ సభ్యులు రమణయ్య కృష్ణకుమార్ భాస్కర్ చింత భాస్కర్ బ్యాంకు మేనేజర్లు సిబ్బంది బ్యాంక్ వాటాదారులు ఖాతాదారులు పాల్గొన్నారు.

## దాదా.. నీ దందాలు బయటపెడతాం!

### నాడు నీవో బికారి.. నేడు కోటీశ్వరుడు ఎలా?

### కూటమి ప్రభుత్వంపై నోరు జారితే ఊచలు లెక్కపెట్టిస్తాం

### తాడిపత్రి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున



అనంతపురం, మేజర్ న్యూస్ : దాదా నోరు అదుపులో పెట్టుకో కూటమి ప్రభుత్వంపై నోరు జారితే దాదా నీ దందాలు బయట పెడతామంటూ తాడిపత్రి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనంతపురం నియోజకవర్గ ఇన్చార్జి దాదా గాంధీ కూటమి ప్రభుత్వం పై చేసిన విమర్శలపై కౌన్సిలర్ గట్టిగానే స్పందించారు. ఏమప్పా దాదా గాంధీ మరిచిపోయావా నీ నీఛ బతుకు బయట పెట్టమంటావా, మెడలో శతస్కోప్ ఎలా వేసుకోవాలో కూడా తెలియని నీవు కోర్ట్ రోడ్ లోని ఆశ హాస్పిటల్ లో డాక్టర్ గా చలామణి అయ్యావు ఆ విషయం, ఆ పత్రికలో వచ్చిన ఆర్టికల్ మళ్లీ గుర్తు చేయమంటావా, ఏమ్మా గాంధీ దాదా ఒక హాస్పిటల్లో పనిచేసే నీకు ఈరోజు ఇన్ని కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి, నీవు ఎవరికి బినామీ అన్నది కూడా బయట పెడతామ్, నీవు నిర్వహిస్తున్న ఆ హాస్పిటల్స్ నగరపాలక నియమ నిబంధనలకు విరుద్ధం అన్నది నీకు తెలియదా, ఆ స్కూల్స్ ఎలా వచ్చాయి నీకు, రూ, కోట్లు ఖర్చుపెట్టి భవంతులు ఎలా కడుతున్నావ్, దాదా మరోసారి కూటమి ప్రభుత్వంపై మా అధినేతలపై నోరు జారితే నీ అక్రమ భవంతుల వద్ద ఆందోళన చేసైనా నీ చిల్లర నీచ జీవితాన్ని బహిర్గతం చేస్తామంటూ ఘాటుగానే వారు పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ అనంతపురం అర్బన్ ఇంచార్జ్ దాదా గాంధీని హెచ్చరించారు.

## అపార్‌లో ఆధార్ అవరోధాలు అధిగమిస్తాం..

▸▸ మొదటి పేజీ తరువాయి



డిజిటల్ అసిస్టెంట్లు, ఆధార్ నోడల్ ఆఫీసర్లు, ఏ పి ఓ, ఏ ఎస్ ఓ ల అనుమానాలను నివృతి చేయడంతో పాటు త్వరితగతిన తప్పిదాలను సరి చేసే విధంగా అవగాహన పెంపొందించడం జరిగిందన్నారు. 20వ తేదీ బుధవారం గుంతకల్ ( గుత్తి) డివిజన్ పరిధిలోని అధికారులకు డిజిటల్ అసిస్టెంట్లకు, 21న కళ్యాణదుర్గం డివిజన్ అధికారులు డిజిటల్ అసిస్టెంట్లకు కలెక్టరేట్ లో ఉదయం 10:30 నుండి ఒంటిగంట వరకు అవగాహన తరగతులు ఉంటాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అపార్ నమోదులో తప్పిదాలకు ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్యకు తెలిపారు.

## పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే పనులు ప్రారంభించండి..

- అసెంబ్లీలో రాప్తాడు రైతుల ఆవేదనను వినిపించిన ఎమ్మెల్యే పరిటాల సునీత...
- గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఎంతోమంది రైతులు నష్టపోయారు...
- ఆరోజు భూములు ఇచ్చిన రైతులకు నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలి..
- పీఏబీఆర్ కుడికాలువ ద్వారా 53 చెరువులకు నీరు అందించాలి..
- సభ దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**రామగిరి మేజర్ న్యూస్:** గత ఐదేళ్లలో నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం ఆమె అసెంబ్లీలో పేరూరు ప్రాజెక్టుతో పాటు పీఏబీఆర్ పరిధిలోని రైతులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. పెన్నా నదిపై సుమారు 66 ఏళ్ల క్రితం పేరూరు ప్రాజెక్టు నిర్మించారని.. ఆ రోజుల్లోనే 1.08 టీఎంసీల కెపాసిటీతో, ఒకకోటి 69 లక్షల రూపాయలు వెచ్చించి రిజర్వాయర్ నిర్మించారని గుర్తు చేశారు. అయితే రిజర్వాయర్ నిర్మించి 66 ఏళ్ళు పూర్తయినా.. ఇప్పటివరకు కనీసం 16 సార్లు కూడా పూర్తిస్థాయిలో నీరు రాలేదన్నారు. 2012 సంవత్సరంలో అప్పటి ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు పాదయాత్ర చేస్తున్న సమయంలో పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా జలాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. 2012లో ఇచ్చిన హామీ ప్రకారం 804 కోట్ల రూపాయలతో హంద్రీనీవా నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ఇందుకోసం 54 కిలోమీటర్ల మేర కాలువ, నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు, సోమరవాండ్లపల్లి, పుట్ట కనుమ రిజర్వాయర్లు నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఇందుకోసం 2000 ఎకరాలు భూమి కూడా సేకరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వెయ్యి ఎకరాలు ఇచ్చారన్నారు. అయితే ఇందులో కేవలం 95 ఎకరాలకు మాత్రం కేవలం ఐదు కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు. కానీ ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేతకానితనం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రతిపాదించిన ప్రాజెక్టులు నిర్మించకుండా కొత్త డిజైన్లు తీసుకొచ్చారన్నారు. కనీసం ఒక్క ఎకరా కూడా భూమి సేకరించలేదని విమర్శలు చేశారు. భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లపాటు పంటను కూడా కోల్పోయారన్నారు. వర్షం వల్ల ప్రాజెక్టుకు నీరు చేరితే... దిగువ ప్రాంతాలకు విడుదల చేసేందుకు గేట్లను ఎత్తే క్రమంలో మూడు గేట్లు విరగ్గొట్టారని దానివలన నీరంతా ఏరు పాలైందన్నారు. నేటికీ ఇక్కడ భూములు ఇచ్చిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేరూరు ప్రాజెక్టుకు నీరు వస్తుందన్న ఆశలతో ఉన్నారన్నారు. అందుకే ప్రస్తుత ధర ప్రకారం భూములు ఇచ్చిన రైతులందరికీ నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరోవైపు పీఏబీఆర్ కుడికాలువ ద్వారా అనంతపురం జిల్లాలో 29 చెరువులు, శ్రీ సత్యసాయి జిల్లాలో 24 చెరువులు మొత్తం ఉమ్మడి జిల్లాలో 53 చెరువులకు నీరు అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇందుకోసం ఐదు నుంచి ఏడు టీఎంసీల నీరు అవసరం ఉందన్నారు ప్రభుత్వం ఈ ప్రాంత రైతులను దృష్టిలో ఉంచుకొని 5 నుంచి 7 టీఎంసీలు నీటిని పీఏబీఆర్ కుడికాలువకు విడుదల చేయాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

## "భో" జాదూగర్!!

### ఇది అనంత నగరం సర్వేనెంబర్ 117లో దారుణం..

### ఓ సర్కిల్ పోలీసు అధికారి ప్రమేయంపై అనుమానం

**కబ్జా చేసి భూ యాజమానినే భయభ్రాంతులకు**

**అడిగితే దాడులు తప్పుడు కేసులు**

**ఆందోళనలో బాధిత కుటుంబం..**

**డిఐజి, జిల్లా ఎస్పీ పైనే ఆశలు**

> వారిది కాదు ఆ స్థలం. ప్రభుత్వపరంగా ఏ రికార్డు తీసుకున్నా అందులో వారి పేర్లు ఉండవు. నిజమైన భూ యాజమాని స్థానికంగా లేడని గమనించి రూ. కోటికి పైగా విలువైన ఆ స్థలాన్ని కబ్జా చేశారు. ఈ విషయం ఆ భూమి యాజమానికి ఆలస్యంగా తెలిసింది. అది కూడా తమ స్థలం ఫలానా చోట ఉంది చూద్దాం అనుకుని అక్కడికి వెళితే అక్కడ ఏకంగా నిర్మాణాలే చేపట్టేశారు. ఇది మా స్థలం ఎందుకు మీరు ఇక్కడ నిర్మాణాలు చేపట్టారు అని ప్రశ్నించినందుకు పాపం ఆ భూ యజమాని పైనే దాడులు చేయడమే కాక తప్పుడు కేసు కూడా పెట్టించారని తెలిసింది.

**రాప్తాడు, మేజర్ న్యూస్**

ఇదంతా ఎక్కడో కాదు ఏ మారుమూల ప్రాంతము కాదు అనంత నగరంలోని పాపంపేట గ్రామ పొలం సర్వేనెంబర్ 117(7)వ లెటర్ ప్లాట్ నెంబర్ 15 కు సంబంధించిన వ్యవహారం. ఈ స్థలాన్ని 1971లోనే ఎరుకల గుజ్జల మారన్న కొనుగోలు చేశాడు. అప్పటి కాలంలో అక్కడ నివాసాలు ఏవి లేకపోవడంతో తన సొంత గ్రామమైన కళ్యాణ దుర్గం మండలంలోని కదదర కుంటలోనే ఏళ్ల తరబడిగా తన కుటుంబంతో జీవిస్తున్నాడు. తన భూమికి సంబంధించిన అన్ని రికార్డులు తన వద్ద ఉండడంతో సర్వే చూపిద్దా మని ఎనిమిదేళ్ల క్రితం ఆ ప్రాంతానికి వెళ్లగా అక్కడున్న నాగప్ప, ఓబులమ్మ, చౌడమ్మ, వాసు,రవి, నాగేంద్రలు ఆయన స్థలాన్ని కబ్జా చేసి అతని కనీసం భూమిలోకి కూడా రానివ్వకుండా అడ్డుపడుతుండడం విశేషం. కబ్జా చేసినవారికి అటు లాయర్లు ఇటు పోలీసులు అండగా నిలుస్తున్నారని పేద వృద్ధులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



జిల్లా ఎస్పీకి న్యాయం చేయాలని బాధితులు అందజేసిన అర్జీ పత్రం



అసలైన యజమాని ఎరుకల గుజ్జల మారెన్న పేరిట ఉన్న పత్రం



బాధితుడు గుజ్జల మారెన్న

ఎంత అన్యాయమంటే భూ సర్వే యాక్ట్ ప్రకారం ఈసీ తీసినా అందులో ఎరికల గుజ్జల మారెన్న పేరుతో ఉన్న దస్తావేజులు బయటపడుతున్నాయి. దీంతో తమకు కోర్టులో న్యాయం జరుగుతుందని వారు కోర్టుకు వెళ్లారు. అయి తే వీరు వాయిదాలకు పూర్తిస్థాయిలో వెళ్ళినప్పటికీ వాయిదాలకు వెళ్ళనట్లు తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టించారు. ప్రస్తుతం ఈ స్థలానికి సంబం ధించి తీసిన ఈసీ ఈ ఏడాది జూన్ 24 న తీయగా అందులో కూడా చిన్న నారప్ప గారి బయన్నతో ఎరికల గుజ్జల మారెన్న పేరుతోనే ఈసీ అందుబాటులో ఉంది.

### భయాందోళనలకు గురి చేస్తూ దాడులు..

సదరు స్థలానికి సంబంధించి అన్ని అర్హతలు ఉన్న తన వద్ద పూర్తి స్థాయిలో వాటికి సంబంధించిన దస్తావేజులు ఉన్నప్పటికీ నాగప్ప అతని బంధుగణం తన భూమిని ఆక్రమించుకొని ఏకంగా నిర్మాణాలు చేపట్టి తనపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారంటూ బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఏళ్ల తరబడి తాము రక్షించుకుని వచ్చిన భూమికి సంబంధించి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఇలా దౌర్జన్యం చేయడం సబబు కాదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇందులో ఓ సర్కిల్ పోలీస్ అధికారి ప్రమేయం ఉండడం వల్లే తనకు న్యాయం జరగ డం లేదని, డిఐజి, జి ల్లా ఎస్పీ చొరవ చూపి తమకు న్యాయం జరిగే లా చూడాలని ఆ బాధి తుడి కుటుంబం వేడు కుంటోంది. అసలు ఎవరా సర్కిల్ ఇన్స్పెక్ట ర్, ఈ స్థలంలో ఆయన వాటా ఎంత, ఆ బాధితుడికి అన్యాయం చేసిన వారెవరు వారి బ్యాక్‌గ్రౌండ్ ఏంటి అన్నది మరో కథనంలో 'మేజర్ న్యూస్' వివరించే ప్రయత్నం చేస్తుంది.



Government of Andhra Pradesh
Registration and Stamps Department
STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

| Date : | App No : | Statement No : | Village : | Ward - Block : | Survey No : |
|---|---|---|---|---|---|
| 18-11-2024 13:21:58 | 241118693866 | 101832679 | PAPAM PETA | 0 - 0 | , 117/7, 117/7P, |

| House No : | Plot No/Bi No : | Extent : | Built up : | Flat No : | Apartment : |
|---|---|---|---|---|---|
| - | ,15, | - | - | - | - |

Bounded by North : - South : - East : - West : -

Sri/Smt : r having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the mentioned property.

----- NIL -----

Do E-Sign Dashboard

ఈనెల 18వ తేదీన తీసిన ఈసీ

## ఖాద్రీశుడి హుండీ ఆదాయం లెక్కింపు



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. 67 రోజులకు గాను రూ.8714,129 నగదు, 57 గ్రాములు బంగారం, 352 గ్రాముల వెండి హుండీలో కానుకలు సమర్పించినట్లు తెలిపారు. యూఎస్ఏ డాలర్స్ 606, యూఏఈ 300 డాలర్స్, కెనడా రూబ్ 20, కువైట్ 1/4 దినార్, నేపాల్ 50 రూపీస్ కరెన్సీని సైతం హుండీలో భక్తులు సమర్పించినట్లు వివరించారు. కార్యక్రమంలో హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారి రవీంద్ర రాజు, కెనరా బ్యాంక్ మేనేజర్ అనంత బాబు, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తాదులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీకు ఘన నివాళి



పుట్టపర్తి మేజర్ న్యూస్: దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పుట్టపర్తిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు కోటా సత్యనా రాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ప్రపంచం లోనే అత్యంత శక్తివంతమైన మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అనేక విప్లవాత్మక ప్రాజెక్టులు, సాహసోపేతమైన నిర్ణయాల ద్వారా దేశ సర్వతోముఖాభివృద్ధికి దోహద పడిన ఉక్కు మహిళగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఉపాధ్యాయ పోస్టులకు తాత్కాలిక పద్ధతిలో భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో ఖాళీగా ఉన్న గెస్ట్ ఉపాధ్యాయ పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి ఏ.ఉదయశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి విద్యా అర్హతలు పీజీ, బిఈడి, టెట్ క్వాలిపై సర్టిఫికెట్, పి.జి.టికి పిజి, బి.ఈ.డి, టెట్ క్వాలిఫై సర్టిఫికెట్, టి.జి.టి భర్తీకి డిగ్రీ, బి,ఈ,డి, టెట్ క్వాలిఫక్ష్మ సర్టిఫికెట్, పి.ఈ.టి బీ.పీ.ఎడ్, టెట్ క్వాలిఫై సర్టిఫికెట్ కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఇలా వున్నాయి. తిమ్మాపురం గురుకుల బాలికల పాఠశాలలో టిజిటి బీఎస్, పీజీటి సోషియల్,ఉరవకొండ బాలికల పాఠశాలలో ఇంగ్లీష్ (జెఎల్), కురుగుంట బాలికల పాఠశాలలో (జెఎల్ ఇంగ్లీషు,పీడీ),అమరాపురము బాలికల పాఠశాలలో టిజిటి పీఎస్, టిజిటి హిందీ, పీజీటి ఇంగ్లీషు, గుత్తి బాలికల పాఠశాలలో జెఎల్ క్రెమిస్ట్రి, జెఎల్ ఇంగ్లీషు, హిందూపురము బాలుర పాఠశాలలో టిజిటి పీఎస్, హిందూపురము బాలికల పాఠశాలలో టిజిటి పీఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 21న కురుగుంట జూనియర్ కళాశాలలో జరిగే డెమో/ వాక్ ఇన్ ఇంటార్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని ఆమె తెలిపారు. బాలికల పాఠశాలల్లో పనిచేయుటకు మహిళలతో మాత్రమే భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ కనపరిచిన తరిమెల విద్యార్థులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని తరిమెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో రెండు పథకాలు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం వెంకన్న తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిఫ్ పోటీలలో రెండు రాష్ట్ర స్థాయి పథకాలు సాధించడం సంతోషకరమని తెలిపారు.




దిల్షాద్ సిల్వర్ మెడల్ పథకం సాధించారని తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేయ డంతో పాటు విద్యార్థులు ఆటల పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి పాఠశా లకు మంచి పేరు తీసుక రావాలని సూచించారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో అభినందించినట్లు తెలియజేశారు.

# 'పెత్తం'దారు పోకడలు..

### – మున్సిపాల్టీ అంతా శానిటేషన్ ఉద్యోగిదే – సచివాలయాల శానిటేషన్ ఉద్యోగులపై రువాబు
### – అంతా నా మాట వినాల్సిందే – ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న వైనం

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** సమాజంలో కొంత మంది పెత్తందారు పోకడలతో.. జనాలపై రువాబు చేస్తుంటారు.. అదే కోవలోనే కదిరి మున్సిపాల్టీలోని సచివాలయ శానిటేషన్ ఉద్యోగి మున్సిపాల్టీలో అతనొక్కడే విధులు నిర్వహిస్తున్నట్లు అందరిపై పెత్తందారు అవతారమెత్తి ఉద్యోగుల తాను చెప్పినట్లు వినాలని సచివాలయాల శానిటేషన్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులపై అజమాయిషి చెలాయిస్తున్నారు. పట్టణంలోని నిజాంవలీ కాలనీలో ఉన్న 14వార్డు సచివాలయంలోని శానిటేషన్ ఉద్యోగి పరమేష్ పని చేయాల్సి వుండగా కదిరి మున్సిపాల్టీ పెత్తనం అంతా నాదే..అన్న రీతిలో ఆ ఉద్యోగి వ్యవహారశైలి కొనసాగుతోంది. కదిరి పట్టణంలో పారిశుద్యం విభాగంలో తాను చెప్పిందే వేదం అన్న రీతిలో ఉద్యోగి మితిమీరి మరింతగా చెలరేగిపోతున్నట్లు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పట్టణంలో శానిటేషన్ వాహనాలను సైతం కొన్ని వార్డులకే పంపాలని హుకుం జారీ చేశారని, ఆ ఉద్యోగి మాటలు వినని కార్మికులతో పాటు వార్డు



శానిటేషన్ ఉద్యోగులను మనో వేదనకు గురి చేస్తున్నట్లు పలువురు శానిటేషన్ ఉద్యోగులు వాపోతున్న విధానం కొనసాగుతోంది. శానిటేషన్ వాహనాలను తానే పర్యవేక్షిస్తున్నాను.. మాట మీరంతా వినాలి..వినకుంటే నేను వాహనాలను మీ వార్డులకు పంపను.. కావాలంటే మీరు మున్సిపల్ కమీషనర్‌కు చెప్పుకోండి అంటూ అందరిపై పెత్తనం చెలాయిస్తున్నట్లు పలువు రు ఉద్యోగులు వాపోయారు. కేవలం ఒక్క శానిటేషన్ ఉద్యోగి ఇలా చెలరేగి పోతుంటే మున్సిపల్ అధికారులు ఆయనకే వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణలు మున్సిపాల్టీలో విన్పిస్తున్నాయి. మున్సిపాల్టీ ఉద్యోగి పరమేష్ తమను ఇబ్బందులు పాలు చేస్తున్న తీరుపై పలు దఫాలు పిర్యాదులు చేసినా చర్యలు శూన్యమని పలువురు శానిటేషన్ సిబ్బంది వాపోతున్నారు. తన మాట వినలేదని ఉన్నతా ధికారులకు లేనిపోని విషయాలు చెప్పి వేతనాలను ఇవ్వకుండా జాప్యం చేయిం చడం, కార్మికులను వేధింపులను గురి చేయ డం ఆ ఉద్యోగిగా రివాజు మారింది. దీనిపై కార్మికులు, చెత్తను తరలించే డ్రైవర్లు కలిసి దేహశుద్ది సైతం చేసినట్లు కార్మికులు ఆరోపణగా ఉంది. అయినా ఆ ఉద్యోగికి బుద్ది రాలేదని పలువురు కార్మికులు పేర్కొంటున్న విధానం ఉంది. మున్సిపల్ ఉన్నతాధికారుల కంటే శానిటేషన్ ఉద్యోగి పరమేష్ వేధింపులు భరించలేకున్నామని కార్మికులు వాపోతున్నారు. పెత్తందారు పోకడలతో శానిటేషన్ సిబ్బందిని, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆయనపై చర్యలు తీసుకోవాలని, ఆయనను ఆ వార్డు సచివాలయాలనికే పరిమితం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను సచివాయాల ఉద్యోగులు కోరుతున్నారు.

## కౌలు గుర్తింపు కార్డు పొందిన ప్రతి రైతుకు బ్యాంకుల్లో రుణాలు

### – జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో కౌలు గుర్తింపు పొందిన ప్రతి రైతుకు సమీప బ్యాంకుల్లో రుణాలు పొందవచ్చునని, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని కృషి భవన్‌లో కౌలు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ భూమిని కౌలుకు తీసుకుని సాగుచేసుకుంటున్న ప్రతి రైతుకు ప్రభుత్వం కౌలు గుర్తింపు కార్డులు పంపిణి చేస్తోందని, ఈ కార్డులు పొందిన రైతులకు ప్రభుత్వం మిగిలిన రైతులతో సమానంగా అన్ని పథకాలను వర్తింప చేస్తుందని ఆమె తెలిపారు.ముఖ్యంగా బ్యాంకుల్లో రుణాలు పొందవచ్చునని, దీనిపై ఇప్పటికే రైతు సేవా కేంద్రం సిబ్బంది గ్రామాల్లో కౌలు రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 2024 –25 సంవత్సరానికి రబీ సీజన్ నుంచి ప్రతి రైతు తమ పంటల భీమా పథకం కోసం ప్రీమియం డిసెంబర్ 15తేదీ లోపు చెల్లించుకోవాలని ఆమె తెలిపారు. ఏడిఏ ఎం.రవి మాట్లాడుతూ పంట సాగు చేసిన ప్రతి రైతు కూడా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదుచేసుకుంటేనే పంట నష్టం జరిగితే నష్ట పరిహారం కౌలు




రైతుకు వస్తుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి కౌలు రైతులు కూడా అర్హులని తెలిపారు.సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ శ్రీ శక్తి రుణాలు రూ. 5 లక్షల వరకు బ్యాంకులో లోను వస్తుందని తెలిపారు. సి. జి.ఎఫ్.ఎం స్కీమ్స్ క్రింద రూ. 1,50,000 వరకు రుణాలు ఇస్తారని తెలియజేశారు. రైతు తమ బ్యాంకులో 20 రూపాయలు ప్రధానమంత్రి సురక్ష బీమాకు, రూ. 440రూపాయలకు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమాకు డబ్బులు చెల్లించి బీమాలు పొందాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతపురము ఏవో జె.శశికళ, ఎఈవోలు బి.మురళీకృష్ణ, అలేఖ్య, జిల్లా వ్యవసాయ కార్యాలయం టెక్నికల్ వ్యవసాయ అధికారిని సునీత, అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిజి ప్రాజెక్ట్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ సమితి చిల్డ్రన్స్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త, ఆధ్వర్యం లో ఘనంగా బాలల హక్కుల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై గోపి హాజరై.. మాట్లాడుతూ సమాజంలో ఏదో ఒకచోట బాలికలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని, వాటిపట్ల ప్రతి బాలిక జాగ్రత్త వహించాలని, బాలికల హక్కు భంగం కలిగించే నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించి నట్టు తెలిస్తే మీ తల్లిదండ్రులకు, పోలీసులకు, 100 కి, 1098 కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. బాల్యవివాహాలపై అవగాహన కల్పించి బాల్య వివాహ రహి తముగా ఉంటామని బాలికలచేత ప్రతిజ్ఞ చేశారు. విద్యలో ఉత్తమ ప్రతిభ



కనబరిచిన వర్షిణి, క్రీడల యందు జాతీయ స్థాయికి వెళ్లిన మహేశ్వరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ సమితి రక్షణాధికారి నాగ లక్ష్మి, సిఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, వనజాక్షి, సమత సంస్థ శ్రీనివాసులు నాయు డు బాబ్జాన్ ,మెహం తాజ్,కళాశాల ప్రిన్సిపాల్ సుస్మిత, జోష్న, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండె జబ్బులపై ముందు జాగ్రత్త అవసరం

**-ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచన**
**-ధర్మవరంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రస్తుత సమాజంలో గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. 25వ వార్డ్ ఇంచార్జ్ భీమినేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో తన అవ్వ భీమినేని నారమ్మ జ్ఞాపకార్థం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎర్రగుంట సర్కిల్ వద్ద ఉన్న శిశు సంక్షేమ కార్యాలయంలో కిమ్స్ సవేరా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని పరిటాల శ్రీరామ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలకు ఉచితంగా గుండె పరీక్షలుచేయడంతో పాటు మందులు కూడా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 200 మంది పేదలు వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోమనిషి జీవితం యాంత్రికంగా మారుతోందని...మానసిక ఒత్తిడి కూడా బాగా పెరిగిందన్నారు. అందుకేగుండె నొప్పితో మరణాలు కూడా సంభవిస్తున్నాయని అన్నారు. గుండె జబ్బులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. ఇందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య సేవలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పరిటాల శ్రీరామ్ సూచించారు. ఏపీ సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమిషన్ కాటమయ్య, కమిషనర్ ప్రమోద్ కుమార్, టిడిపి పట్టణాధ్యక్షు లు పరిషే సుధాకర్, శ్రీశైలం పురుషోత్తం గౌడ్ మాధవరెడ్డి, గుడిపాటి సురేష్ చౌదరి, హొటల్ సురేష్, లక్ష్మీపతి, టైలర్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# పురాతనశివాలయం పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి..

**-దేవాదాయ శాఖ మంత్రికి నాగసముద్రం గ్రామస్తుల విజ్ఞప్తి..**
**-ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రిని కలిసిన గ్రామస్తులు...**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వాలని... దేవాదాయ శాఖ మంత్రిని గ్రామస్తులు కోరారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అమరావతిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను గ్రామస్తులు కలిశారు. శివాలయం పునర్నిర్మాణానికి సంబంధించిన అంశం గురించి దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే సునీత గ్రామస్తులతో కలసి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 50 సెంట్లు స్థలంలో పురాతన శివాలయం ఉందని.. అయితే ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పునర్ని ర్మాణానికి కొందరు దాతలు ముందుకు వచ్చారన్నారు. అయితే తిరు మల తిరుపతి దేవస్థానం ద్వారా నిధులు వచ్చే విధంగా చూడాలని మంత్రికి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీతతో పాటు గ్రామ స్తుల విజ్ఞప్తిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే దేవాదాయ శాఖ ఇంజనీర్ల ద్వారా అంచనాలు వేయించి నిధులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## గ్రంథాలయంలో మహిళా దినోత్సవం



**రొద్దం, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మంగళవారం మహిళా దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ చిత్ర టానికి పూలమాలలు వేసిన వాళ్ల అర్పించారు. అనంతరం మహిళ సాధికారతపై చర్చించి దిశా చట్టంపై విద్యార్థినీయులకు అవగాహన కల్పించారు. స్వాతంత్ర ఉద్యమాల్లో పాల్గొన్న వీరవనితలు ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు,దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారి నాగరాజు విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం విజయవంతం చేయండి

**శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవి రాజు స్వామి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పంచాయతీ పరిధిలో ఉన్న గుమ్మయ్య గారి పల్లిలో వెలసి ఉన్న శ్రీ మారెమ్మ దేవాలయంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ డాక్టర్ దేవి రాజ స్వామి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ గుమ్మయ్య గారి పల్లి గ్రామ కమిటీ మండల సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు, అందులో భాగంగా జనవరి 5వ తారీఖున విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడలో దేవాలయాల ను రక్షించుకుందాం అని హైందవ శంఖారావం బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విజయవాడ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవి రాజ్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ వేదవ్యాస్, సోమలపల్లి హరినాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రమేష్ గుప్తా, విశ్వ హిందూ పరిషత్ కమిటీ మండల కమిటీ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఇద్దరు మృతి..

**-నివాళులర్పించిన వైసీపీ నాయకులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వినాయక నగర్ ,సాయి నగర్ కు చెందిన ఇరువురు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మంగళవారం విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి ,జడ్పిటిసి డిసి అశోక్, టౌన్ కన్వీనర్ గోవిందమ్మ శ్రీనివాసులు, నాయకులు వినాయక నగర్ లో నవకోటి నారాయణప్ప గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్సలు పొందుతూ మంగళవారం మృతి చెందడం జరిగింది. ఆయన స్వగృహానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సాయి నగర్ చాకలి వెంకటేష్ అనారోగ్యంతో చికిత్సలు పొందుతూ మృతి చెందడం వారి స్వగృహం వద్దకు వెళ్లి పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపుతూ తాము అండగా ఉంటామని ధైర్యాన్ని కల్పించారు. ఏదేమైనా వారి మృతి తీరని లోటుగా భావించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమ బాధను వ్యక్తపరిచారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఇమావళి, డీలర్ బాబు, గూడూరు రమేష్ ,లక్ష్మీపతి తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

**-పరిటాల కుటుంబానికి కృతజ్ఞతలు**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మరియు పరిటాల శ్రీరామ్ , పరిటాల సిద్దార్థ సహకారంతో మండలంలోని నసన కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మార్క్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముత్యాలం పల్లి డాక్టర్ రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత గుండె వైద్య శిబిరంలో 126 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఇలాంటి హెల్త్ చెకప్ లు పెట్టించినందుకు పరిటాల కుటుంబానికి ,మండలంలోని నాయకులకు, హాస్పిటల్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, స్థానిక నాయకులు కాంత స్వామి, రాము, లింగన్న ,రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మారుతినగర్లో నివసిస్తున్న' మస్తాన్ వలీ, నస్రీన్ల కుమారుడు సమీర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మొదటి సం వత్సరం చదువుతున్నాడు. అయితే పాఠశాల తరపున హాకీ ఆడటానికి వెళ్లి తలకు బలంగా తగలడంతో రక్తం గడ్డకట్టి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విద్యా ర్థికి అత్యవసరంగా ఆపరేషన్ చేయిం చాలని వైద్యులు తెలిపారు. దీంతో ఆస్పత్రికి వెళ్లడానికి డబ్బులు లేక ఇబ్బందు లుపడుతుండటంతో విషయం తెలుసుకున్న ఎం ఎండీఏసత్యసాయి జిల్లా అధ్యక్షుడు రోషన్, జమీర్లు తక్షణమే స్పందించి తనవంతుగా రూ.10వేలు విద్యార్థికుటుంబసభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎండీఏ నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ దాదాపీర్, సభ్యులు నబిజిక్రియ, ఖాదర్ వలీలు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్యాయత్నం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన రేణుక అనే యువతి మంగళవారం ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు రేణుకా అనేయువతి ఇంటిలో ఎవరు లేనిసమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నంకు గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇందిరా గాంధీ 107 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నట్లు గ్రంథాలయ అధికారిని సౌభాగ్యవతి అంజలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన గ్రంథాలయ శాఖలో ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 6వరోజు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రదీప్ హాజరు కావడం జరిగింది. తొలుత ఇందిరాగాంధీ చిత్రపటానికి అంజలి సౌభాగ్యవతి తో పాటు గ్రంథాలయ సిబ్బంది ముఖ్య అతిథి నాగమణి ఉపాధ్యాయురాలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ ఇందిరాగాంధీ చేసిన సేవలను వారు కొనియాడారు. అదేవిధంగా దిశా చట్టంపై అవగాహనను, మహిళ సాధికారతపై అవగాహనను కల్పించారు. మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలను చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణ నాయక్, గంగాధర్లతో పాటు రాజారెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాల కోసం తహశీల్దార్‌కు అర్జీలు



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో మంగళవారం రోజున తహసిల్దార్ కార్యాలయంలో సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో మండల తాసిల్దార్ కు అర్జీ లు సమర్పించడం జరిగినది మండల పరిధిలో గల నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇళ్ల పట్టాలి ఇచ్చి ప్రభుత్వం వారు ఇల్లు కట్టించి ఇవ్వాలని మండల సిపిఐ నాయకులు మరియు జిల్లా సిపిఐ వ్యవసాయ సహాయ కార్యదర్శి నారిగోళ్ల కుల్లాయప్ప బత్తలపల్లి మండల బత్తల నాగభూషణ వ్యవసాయ సంఘం సహాయ కార్యదర్శి బత్తలపల్లి మండలం కత్తె నారాయణస్వామి మరియు తాడుమర్రి మండల వ్యవసాయ సంఘం కార్యదర్శి లక్ష్మీనారాయణ మండల అధ్యక్షుడు ఎం దాసన్న మండల ఉపాధ్యక్షులు చౌడప్ప మండల సహాయ కార్యదర్శి చిన్న పెద్దన్న రాముడు పుల్లంపల్లి నాగేంద్ర శివయ్య వ్యవసాయ సహాయ కార్య వర్గ సభ్యులు శివయ్య శేషు ఓ సూరప్ప పోతలయ్య తదితర కార్యకర్తలు పాల్గొని ఎమ్మార్వో ఆఫీసులో అర్జీలు సమర్పించడం జరిగినది

## జాతి అభ్యున్నతి కోసం పోరాడుతాం

### – బుక్కపట్నం వాల్మీకి రామాలయం కమిటీ సభ్యులు ఎన్నిక



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో వాల్మీకి రామాలయం కమిటీ సభ్యులను, వాల్మీకి పెద్దల ఆధ్వర్యం లో కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అనంతరం కమిటీ అధ్యక్షులు గొర్ల రవికుమార్, ఉపాధ్యక్షులుగా అగ్రహా రం కేశవ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం గొర్ల రవికుమార్ మాట్లాడుతూ జాతి అభ్యున్నత కోసం, దేవాలయ అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలియజేశారు. ఉపాధ్యక్షులు అగ్రహారం కేశవ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధితో పాటు కుల సమస్యల కోసం తనవంతుగా పోరాటం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీచర్ రవిచంద్ర, జననీ డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ జీవన్ గణేష్, డిష్ రాజు కెంపు రాజు రాజేష్ కుమార్ రాజు దుశ్యాలవతో సత్కారం తెలియజేశారు

## సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగన మల మండలం గుమ్మేపల్లి పంచాయతీ లోని గుమ్మేపల్లి గ్రామంలో సర్పంచ్ దేగల లలితమ్మ,జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో విష జ్వరాలు ప్రబలకుండా గ్రామంలోని డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించినట్లు తెలియజేశారు. పంచాయితీలో పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. పురవీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించామని అన్నారు. గ్రామంలో చెత్త,చెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, గ్రామ అభివృద్ధికి సహకరించాలని తెలియజేశారు.

## ప్రత్యేక అలంకరణలో చంద్ర మౌళేశ్వర స్వామి



మడకశిర, మేజర్ న్యూస్: ప్రస్తుతం కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని ప్రధాన దేవాలయాలు వివిధ ప్రత్యేక అలంకరణలతో దేవదేవుళ్ళు భక్తులకు దర్శనమిస్తున్నారు. స్థానిక పట్టణంలోని పావగడ రహదారిలో ఉన్న ప్రసిద్ధి చెందిన చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం ప్రత్యేక అలంకరణతో చంద్రమౌళీశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి కోనుప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లోకేష్ మంగళవారం రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యా యులు చిన్న పెద్దన్న తెలిపారు. మంగళవారం జిల్లాస్థాయిలో న్యూటౌన్ పాఠశాలలో జరిగిన త్రో బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లోకేష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు ఆయన తెలిపారు. సమాచారం తెలుసుకున్న పాఠశాల చిన్న ఓబులు విద్యార్థికి నగదు బహుమతితో పాటు క్రీడా దుస్తులు సామాగ్రి అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్డిఓ ఆధ్వర్యంలో భూసేకరణపై గ్రామ సభలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** కొడికొండ– విజయ వాడల మధ్య నూతనంగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా మండల పరిధిలో అదనంగా చేపట్టనున్న పనుల నిమిత్తం భూసేకరణపై మంగళవారం కొండగట్టు పల్లి, మలక వేముల పంచాయతీలలో ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. మండల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి అవసరమైన స్థలాలను గతంలో సేకరిం చి పరిహారం సైతం అందించడం జరిగింది. ప్రస్తుతం వివిధ గ్రామాల పరిధిలో చేపట్టనున్న చౌరస్తాలు, అదనపు సౌకర్యాల కోసం అదనంగా సేకరించ నున్న భూ సేకరణపై గ్రామస్తులు అభ్యంతరాలు, వినతుల కోసం గ్రామ సభల ను నిర్వహించారు. జాతీయ రహదారి సమీపాన నిర్మించనున్న చౌరస్తాల నిర్మాణానికి మండల పరిధిలోని మలకవేమల, సానేవారిపల్లి, కొండగట్టుపల్లి పంచాయతీల పరిధిలో సుమారు 40 మంది రైతులకు చెందిన 42 ఎకరాలను సేకరించిన ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం సేకరించిన భూములకు ప్రభుత్వం అందించిన పరిహారం పెంచాలని రైతులు



అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం గిట్టుబాటు కాకపోయినా, అదనపు పరిహారం పొందాలన్నా ఉన్నతాధికారులకు, ఆర్బిట్రేషన్ దృష్టికి తీసుకొని వెళ్లాలని అధికారులు సూచించారు, అనంతరం అదనంగా సేకరిస్తున్న భూమి వివరాలు సంబంధిత రైతుల పేర్లను అధికారులు గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ నారాయణ స్వామి, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోండి

### – సబ్ పోస్ట్ మాస్టర్ తిరుపాల్ నాయక్

**అమడగూరు, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అందాలంటే స్థానిక పోస్ట్ ఆఫీస్ లో( ఐపిపిబి ) అకౌంట్ తప్పనిసరిగా ఉండాలని అలాగే ఎన్ పి సి ఐ అనుసంధానం ఉన్న బ్యాంకు ఖాతా లకు మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల సొమ్ము జమవుతుందని ఈ సేవలు పోస్ట్ ఆఫీస్ లో చేస్తున్నామని ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమడగూరు సబ్ పోస్ట్ మాస్టర్ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు.మంగళవారం పోస్టల్ ఇన్స్పెక్టర్, పోస్టల్ సూపరిడెంట్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో ఐపిపిబి అకౌంట్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సబ్ పోస్ట్ మాస్టర్ తిరుపాల్ నాయక్, ఏపీఓ అమరావతి లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ఎన్ పి సి ఐ అనుసంధానం ఉన్న బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయడం జరుగుతుందన్నారు. చాలామంది ప్రజల కు ఈ విషయం తెలియక ఇబ్బందులు పడుతున్నారని. ఈ విషయంపై సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు



అవగాహన కల్పించి ఐపిపిబి అకౌంట్ లు చేర్పించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు పేర్కొ న్నారు. పోస్టల్ సిబ్బంది ఐపిపిబి అకౌంట్లు ఏర్పాటుకు సకాలం లో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా కృషి చేస్తారని వారు పేర్కొన్నారు. అనంతరం పోస్టల్ సిబ్బంది లబ్ధిదారుల శ్రేయస్సు కోసం గ్రామాలకు వెళ్లి ఐపీపిబి అకౌంట్లు నమోదు చేశారు. దాంతో మండల ప్రజలు పోస్ట్ ఆఫీస్ సేవలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు నరహరి ప్రసాద్, నసీం, చాంద్ బాషా, బాబ్జాన్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు ఆదినారాయణ, గీత, రుబీనా, జబీనా, ఇస్లాం, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠా సభ్యులు అరెస్ట్

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్లిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల హెరిటేజ్ ఫుడ్స్ ముందువైపున ఉన్న నిర్మానుష ప్రాంతంలో గల కంప చెట్ల వద్ద అక్రమంగా గంజాయి సరఫరా మరియు అమ్ముతున్న వారిని హిందూపురం రూరల్ రూరల్ సీఐ మరియు యుపిఎస్ సి ఐ కే జనార్ధన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో లేపాక్షి ఎస్ఐ ఎస్ఎన్ నరేంద్ర , తన సిబ్బందితో కలిసి గంజాయి అమ్ముతూ ఉన్న ఆరుగురు సభ్యులను అరెస్టు చేశారు వారి వద్ద నుండి 1.8(1800) గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలల్లో కెళితే ముద్దాయిల వివరాలు వెల్లడించారు 1. సయ్యద్ బర్కత్ అలీ (30)2. వంశీకృష్ణ (20) 3. ఉదయ్ కిరణ్ (22) 4. సయ్యద్ అమీర్ (51) 5. పూరింటి తిమ్మప్ప (45) 6. సైఫుల్లా ఖాన్ (21) గల వ్యక్తుల వద్ద నుండి 1800 గ్రాముల గంజాయిని సీజ్ చేసి వారిని రిమాండ్ నిమిత్తం హిందూపురం జిల్లా కోర్టు ఎదుట హాజరు పరిచారు. వీరిలో నలుగురు హిందూపురం ప్రాంతానికి చెందినవారు ఒకరు లేపాక్షి మండలం చెందిన పి కొత్తపల్లి, మరువపల్లి గ్రామాలకు చెందినవారుగా గుర్తించారు. ఈ సందర్భంగా గంజాయి ముఠా సభ్యులను అరెస్టు చేయడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన సీఐ జనార్ధన్, అంజనేయులు వన్ టౌన్ ఎస్ఐ శ్రీధర్, లేపాక్షి ఎస్సై ఎస్ నరేంద్ర మరియు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లను అభినందించారు.



## గోకులం షెడ్లు త్వరగా పూర్తి చేయాలి

### – పిడి విజయ్ ప్రసాద్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభు త్వం పాడి పశువుల శ్రేయస్సుకై పూర్తి సాయంతో అందిస్తున్న గోకులం షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్టు డైరెక్టర్ విజయ్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రఘునాథ్ గుప్త ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పిడి విజయ్ ప్రసాద్ హాజరయ్యారు. అయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ఆదేశించారు. సమావేశంలో ఏపిడి రమేష్ బాబు, ఏపీవో మంజుల, ఈసి బాలు, టెక్నికల్ అసిస్టెంట్లు గంగాధర్,అబ్బాస్ జహీర్, టీటీఏ హిమాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ లు. పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కు వ్యాసరచన, రంగోలి, చిత్రలేఖనము, మ్యూజిక్ చైర్, దేశభక్తి గేయాలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలలో బహుమతులు అందజేయనున్నట్లు గ్రంథాలయాధికారి బొజ్జేనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షబ్బీర్, పీరే నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రాజెక్టు పనులు ఎప్పటికి పూర్తి చేస్తారో

# నిర్దిష్టమైన గడువు ప్రకటించండి

### - అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో వెనుకబడిన పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులకు నీళ్లు ఇవ్వడమే ఈ ప్రాంతప్రజల చిరకాలకోరిక అని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ నియోజకవర్గంలోని 195 చెరువులకు రాయలసీమ కరువు నివారణ ఎత్తిపోతల పథకం ద్వారా త్వరగా పనులు చేపట్టే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని విన్నవించారు. ఇది అమలు చేస్తే ఈ కూటమి ప్రభుత్వాన్ని ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఈ ప్రాంత ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకుంటారని పేర్కొన్నారు.దక్షిణ భారతదేశంలోనే సత్యసాయి జిల్లా చాల వెనుకబడిన ప్రాంతమని, 33 ఏళ్ల చరిత్రలో సుమారు 19 సార్లు ఈ ప్రాంతంలో కరువు వచ్చిందనీ ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయనీ ఎమ్మెల్యే సభలో వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం



చేయాలన్న సంకల్పంతో అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పటి రాష్ట్ర మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చొరవతో 2018లో జీవో ఆర్టి నెంబర్ 201 ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలోని 6 మండలాలకు హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలు అందించే బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వం నుంచి సర్వే డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కోసం 3.34కోట్లు మంజూరు చేయించారన్నారు. ఆ సమయంలో ఎన్నికల రావడంతో ఆ పథకం అలాగే నిలిచిపోయిందని,2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 195 చెరువులకు నీళ్లు అందించడమే కర్తవ్యం అని ప్రగల్భాలు పలికి ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు.ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క చుక్క నీరు ఇవ్వలేదని గుర్తు చేశారు. 2021లో జీవో 36 కింద రూ. 864 కోట్లు రాయలసీమ కరువు నివారణ ఎత్తి పోతలపథకం కింద అప్పటి వైసిపి ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని,అయితే ఈ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉందన్నారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే నియోజవర్గంలో సుమారు 10వేల ఎకరాలు సాగులోకి వచ్చి సుమారు 2 లక్షల 34 వేల మందికి త్రాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే భవిష్యత్ లో పుట్టపర్తి ప్రాంతం మరో కోస్తాగా మారుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పనులు ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో ,ఎప్పటికీ పూర్తి చేస్తారో నిర్దిష్ట గడువును తెలపాలని శాసనసభలో ప్రభుత్వం ద్వారా మంత్రి నిమ్మల రామానాయుడును ఎమ్మెల్యే పల్లె సిందూర కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## కాలువపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ దేవత సంప్రోక్షణాచర ప్రతిష్ట కార్యక్రమాలు

### - ఆదివాప హెూమములు దుర్గా సప్తశతీ పారాయణం బెల్డోణ రామనాథ శాస్త్రుల వారి ఆధ్వర్యంలో పూజలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ పెద్దమ్మ దేవాలయం, దేవత సంప్రోక్షణచర ప్రతిష్ట కార్యక్రమం పూజలు హెూమాలు బెల్డోన్ రామనాథ శాస్త్రులువారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీక బహుళ చవితి మంగళవారం కాలువపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ దేవికి పూజా కార్యక్రమం నిర్వహించారు మంగళవారం ఉదయం మేళతాళాలతో, వేద పండితులు ఆధ్వర్యంలో భక్తులు, పాల్గొని అమ్మవారిని ఊరేగింపు నిర్వహించడం జరిగింది . మంగళవారం ఉదయం నుంచి ప్రాంత:కాల పూజ దీక్షా హెూమము, ఆదివాప హెూమములు, మూల మంత్ర జపములు, దుర్గా సప్త శతీ పారాయణ, మహా మంగళహారతి నిర్వహించి వచ్చిన భక్తులకుతీర్థ ప్రసాద అందించడం జరిగింది. సాయంత్రం మహాస్నపనం, శయ్యాది వాసం, పుష్పాదివాసం, మూల మంత్ర జపములు, మహాస్నపనము నిర్వహిం చారు. కార్యక్రమంలో చివరి రోజు అయిన 20 తేదీన బుధవారం తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తమున 4:15 నిమిషాల నుండి 5 :15 నిమిషాల కన్యా





లగ్నం నందు చర ప్రతిష్ట, విగ్రహ అలంకారము, ప్రతిష్ట హెూమములు, ఉదయం చండీ హెూమము, బలి, పూర్ణాహుతి మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించబడనని పెద్దమ్మ దేవత భక్తమండలి కాలువపల్లి గ్రామస్తుల తెలిపారు కావున గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సంప్రోక్షణా చర ప్రతిష్ట కార్యక్రమములో పాల్గొని అమ్మవారు కృప పొందగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

## సాయి ట్రస్ట్ సేవలను అభినందించిన జిల్లా కలెక్టర్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఎక్కడ ఏ అవసరం ఉన్నా నేనున్నానంటూ భరోసా ఇస్తూ వారికి కావాల్సిన ఏ అవసరమైన వారిని అన్నివిధాలా ఆదుకుంటూ అందరి మన్ననలు పొందుతున్న సాయి ట్రస్ట్ సేవలు అభినందనీయమని అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. అదేవిధంగా అరుదైన బాంబే బ్లడ్ గ్రూపును కర్ణాటక వారికి అందించడం సంతోషం కలిగించిందని ఆయన అన్నారు. జేఎన్టీయూ ప్రాంగణంలో జేఎన్టీయూ ఆడిటోరియంలో నెహ్రూ యువ కేంద్ర వారు ఏర్పాటు చేసిన జిల్లా యువ ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి వినోద్ కుమార్ జేఎన్టీయూ ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ సుదర్శన్ నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ మణికంఠ, డి డి ఓ శ్రీనివాసులు సాయి ట్రస్ట్ సేవలను అభినందిస్తూ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నారాయణ, రాఘవేంద్ర, ఫణి భూషణ్, పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా న్యాయ సేవాధికారిసంస్థ కార్యదర్శి శివశంకర్ యాదవ్

**అనంతపురము రూరల్ మేజరన్ న్యూస్ :** ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గిరిజనులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార



సంస్థ శివశంకర్ యాదవ్ సూచించారు. మంగళవారం అనంతపురము రూరల్ మండలం నరసనాయునికుంట తండాలో అక్కడ ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారిసంస్థ కార్యదర్శి శివశంకర్ యాదవ్ మారుమూల గ్రామాలల్లో గిరిజనులు కూడా ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలు, ఎస్సీ,ఎస్టీలకు అందించనున్న న్యాయ సేవలు గురించి నిశితంగా వివరించారు. చట్టాల గురించి క్షుణ్ణంగా వివరించారు. వైద్య సేవల గురించి ఆరా తీశారు. గిరిజనులు తమ పిల్లలను బాగా చదివించాలని సూచించారు. గ్రామంలో ఏమైనా సమస్యలున్నాయా ఉన్నా అడుగగా తండా వాసులు పలువురు భూ సమస్యలపై వినతిపత్రాలు అందచేశారు. ఈ సదస్సులో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులు, ఎంపీడీవో దివాకర్, తహశీల్దార్ మోహన్‌కుమర్, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కంటింజెంట్ ఆయాలకు వేతనాలు పెంచాలి

**-మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం సమర్పించిన సిఐటియు**




**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం ప్రభుత్వ, మున్సిపాలిటీ పాఠశాలలందు పనిచేస్తున్న కంటెంజెంట్ఆయాలకు వేతనాలు పెంచాలని సీఐటీయూ నాయకులు మున్సిపల్ చైన్ పర్సన్ కాచర్లలక్ష్మిని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెవి రమణ సిఐటియు మండల కన్వీనర్, టీ.అయూబ్ ఖాన్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చౌడమ్మ. జయమ్మ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ పాఠశాలలందు పనిచేస్తున్న కంటెన్జెంట్ ఆయాలకు వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. దాదాపుగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆయాలకు కేవలం 4000 రూపాయలు వేతనం ఇవ్వడంతో కార్మిక కుటుంబాలు ఆర్థికంగా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు పేర్కొన్నారు. పెరుగుతున్న నీత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలని అదేవిధంగా వారికి పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. పాఠశాల కంటెంజెంట్ అయాలకు కనీసం పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని వారు చైర్పర్సన్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ముంతాజ్ వసంతమ్మ నాగలక్ష్మి గంగారత్న ప్రమీల, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమూర్తిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు దూపు కుంట్ల వరప్రసాద్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** బొమ్మనహలె మండలం చంద్రగిరి కి చెందిన ఆర్యవైశ్య కులానికి చెందిన కృష్ణమూర్తిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ధూప కుంట్ల శబరి వరప్రసాద్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులతోపాటు, ఆర్యవైశ్య సంఘ వాటా అనుబంధ సంఘాల సభ్యులకు ఈనెల 24న అనంతపురంలో జరిగే రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కలవల రాంకుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓ ఆస్తి వివాదంలో కృష్ణమూర్తిని అత్యంత కిరాతకంగా హత్య చేయడం దారుణం అన్నారు. హత్య జరిగిన విషయం సంబంధిత పోలీసులకు ఆర్యవైశ్య సంఘాల తరపున బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈనెల 24 అనంతపురంలో జరిగే నూతన కమిటీ ప్రమాణ స్వీకార అనంతరం కృష్ణమూర్తి హత్య సంఘటనపై కార్యచరణ రూపొందించి కృష్ణమూర్తిని హత్య చేసిన నిందితులకు కఠినంగా శిక్షలు పడేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం నిందితులను త్వరగా కస్టడీలోకి తీసుకొని కఠినంగా శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు కలవల రాంకుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం పొలిటికల్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, ఆర్యవైశ్య యువజన సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు కలవల నాగ తేజ, రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం మీడియా కమిటీ మెంబర్ గ్రందే శ్రీనివాసులు, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు అంబటి అవినాష్, శేగు మురళి,రెడ్డి వంశీ రాం, తదితరులు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ ఏర్పాటు చేయండి..చౌడేశ్వరి కాలనీ వాసుల వినతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చౌడేశ్వరి నక్కలగుట్ట కాలనీలలో 500 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని వారి రాకపోకులకు హిందూపురం రోడ్డు పక్కన బస్ షెల్టర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు మంగళవారం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలలో ఇతరత్రా వ్యాపారాలు కూలి నాలి చేసుకుని కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని వారు రాను పోను ప్రయాణానికి బస్సు షెల్టర్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్క బస్సు అక్కడ ఆపే విధంగా సంబంధిత అధికారులకు నివేదిక అందజేసి తమకు న్యాయం చేయాలని కోరారు మహిళలకు అక్కడ నిలుచుకోవడానికి ఉండడానికి బస్సు షెల్టర్ లేకపోవడం ఇబ్బందులకు గురికావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీటిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే బస్సు షెల్టర్ కు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు గోపాల్ యాదవ్, రామచంద్ర, క్రిష్టప్ప, ఓబులేష్, రవి, మైలారి తదితరులు ఉన్నారు.

# రజక కార్పొరేషన్ డైరెక్టర్‌కు బిజెపి నాయకుల ఘన సన్మానం



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పివి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ అయిన ఎల్లన్న గారి రామాంజనేయులును రజక కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించిన సందర్భంగా మంగళవారం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పీవీ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటుందని దానికి ఉదాహరణ తాడపత్రి కి చెందిన రామాంజనేయులు అని కొనియాడారు. అంకాల రెడ్డి మాట్లాడుతూ బస్తి స్థాయి నుంచి క్రమశిక్షణతో వచ్చిన కార్యకర్త రామాంజినేయులు వారికి ఇచ్చిన ఈ డైరెక్టర్ బాధ్యతను సద్వినియోగం చేసుకొని పార్టీకి మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు.పార్టీ ఏ పదవి ఇచ్చినా దానిని కి న్యాయం చేకూర్చాలని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇన్చార్జి జంగం రెడ్డి అంకాల రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శింగిరి లక్ష్మీనారాయణ, తాడిపత్రి రూరల్ అధ్యక్షులు రాంబాబు, సంచార జాతి జిల్లా అధ్యక్షులు వై వీరభద్రయ్య, మహిళా జిల్లా కార్యదర్శి వాణి, పట్టణం మహిళా అధ్యక్షురాలు బి. విజయలక్ష్మి, మాజీ లీగల్ సెల్ కన్వీనర్ శేషా రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, పట్టణ ఉపాధ్యక్షులు భీమ లింగేశ్వర్ రెడ్డి, వై నాగేశ్వరరావు, రూరల్ ప్రధాన కార్యదర్శి శేషానంద రెడ్డి, రజక సెల్ పట్టణ అధ్యక్షుడు సుబ్బరాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి , ఓబీసీ మోర్చా కార్యదర్శి కడప రాధాకృష్ణ గారు, జిల్లా ట్రేడింగ్ సెల్ కన్వీనర్ శేష్ పాణీ, కార్యకర్తలు నాగ మునయ్య, ఓబి రెడ్డి పాల్గొన్నారు.

# శకుంతలమ్మ పార్టీకి ఎనలేని సేవలు చేశారు

**- ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మధు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా మహిళా సమైక్య నాయకురాలు శకుంతలమ్మ మంగళవారం సాయంత్రం మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని ధర్మవరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ ,కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శకుంతలమ్మ అనంతపురం జిల్లాలో మహిళా సమైక్య నాయకురాలుగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలను సాధించడం పార్టీకి మంచి గుర్తింపు తేవడం జరిగిందని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం శకుంతలమ్మ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. శకుంతలమ్మ పార్థవ దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వాలన్న కుటుంబ సభ్యుల నిర్ణయం అభినందనీయమని తెలిపారు. తాను జీవించినంత కాలం సమాజ సేవ కోసం కృషి చేసిందని మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడటం ఆమె ఆదర్శనీయురాలని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# జాతీయ స్థాయి హాకి పోటీలకు చిగిచర్ల పాఠశాల విద్యార్థి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిగిచేర్ల ఉన్నత పాఠశాలలో 10 వతరగతి చదువుతున్న యామిని జాతీయ సాయి హాకీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 3 నుంచి 5 వరకూ నెల్లూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఉమ్మడి అంతఃపురం జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాదించడం లో కీలక పాత్ర పోషించి, రైట్ ఇన్ లో ఆడి టాప్ గోల్ స్కోరర్ గా నిలిచి రాష్ట్ర సెలెటర్ల దృష్టిని ఆకర్షించి అండర్ 17 ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టు కు జాతీయ స్థాయి హాకీ పోటీలలో ప్రాతినిధ్యం వహించే అవకాశం పొందడం జరిగిందన్నారు. జాతీయ స్థాయి పోటీలు నవంబర్ 22 నుంచి 27 వరకు హర్యానాలో జరుగుతాయి అని తెలిపారు. యామిని 6వ తరగతి నుంచే ప్రతిరోజూ హాకీ సాధన చేస్తూ హాకీ లో అన్ని మెలుకువలు నేర్చుకొని, గత సంవత్సరం కూడా అండర్ 14 స్కూల్ గేమ్స్ హాకీ పోటీలలో కూడా జిల్లా జట్టుకు ప్రాతినిథ్యం వహించిందన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన యామినిని పాఠశాల హెడ్ మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ వారు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోనీ పల్లి గ్రామంలో తెదేపా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మెంబర్ రంగప్ప గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ తాలూకా కార్యదర్శి పవిత్ర అక్కడికి చేరుకొని రంగప్పా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె రంగప్ప కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్‌ను తనిఖీ చేసిన ఆర్జెడి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** విద్యాశాఖ కడప ఆర్జేడీ శామ్యూల్ మంగళవారం జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలో రుద్రంపేట లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని తరగతి గదులను పరిశీలించగా.... ఒక గదిలో విద్యార్థులు నేలపైన కూర్చొని ఉండటాని గమనించి ఎందుకు కింద కూర్చున్నారని హెచ్ఎం తో ఆరా తీశారు. అదేవిధంగా అక్కడే ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను కూడా తనిఖీ చేశారు. అక్కడ కూడా విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా పాపంపేటలో ఉన్న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను కూడా తనిఖీ చేశారు. అక్కడ రికార్డులను పరిశీలించారు.

# కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌కు ఘన సన్మానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ నియోజక వర్గం కోఆర్డినేటర్ ఎంఇ కిఫాయా తుల్లాను స్థానిక యువకులు, ఆయన సన్నిహితులు పూలమాలలు వేసి దుశ్శాలవాలు కప్పి ఘన సన్మానం చేశారు. ఇటీవలే కిఫాయతుల్లాను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కోఆర్డినేటర్ నియామకం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానంకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ తమ యువ నాయకునికి యువత ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు..

**తాడిమర్రి మేజర్ న్యూస్** : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం నాడు శాఖ గ్రంథాలయం తాడిమర్రి నందు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం మరియు మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది , మెదటగా ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఆతరువాత వక్తలు మాట్లాడుతూ ప్రతివక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను గ్రంథాలయం వైపు మళ్లించి,గ్రంథాలయంలో లభించే పలు రకాల పుస్తకాలపై అవగాహన కల్పించి పుస్తకపట్నంపై శ్రద్ధతీసుకొనేలా కృషి చేయవలసిందిగా తెలియజేసారు. గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాలను ప్రశాంసిస్తూ కొనియాడారు. విద్యార్థులలో ఆసక్తి పెంచే ఇలాంటి కార్యక్రమాలు ఇంకా నిర్వహించాలని తెలియజేసారు. ప్రతి విద్యార్థి గ్రంథాలనికి వచ్చి విజ్ఞానాన్ని పెంపోందించుకోవలని మీకు నచ్చిన చాలా పుస్తకములు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కొరినారు. ఈసందర్భంగా రిజ్వాన్ బేగం మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దశ చాల ముఖ్యమైనది అని , ఈ వయసులో పిల్లలు బాగా చదువుకోవాలి అని , చిరిగినా గుడ్డ అయిన కట్టుకో ఒక పాత పుస్తకం కొనుగోలు చేయమని కోరారు. అనంతరం ఈ కార్యక్రమంకు విచ్చేసిన ముఖ్యాతిథుల చేత 57వ జాతీయ గ్రంథాలయ వరోత్సవాలలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచి పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు



ప్రధానం చేయడం జరిగింది. గ్రంథాలయాధికారి డి. శీనా నాయక్ మాట్లాడుతూ ఈ గ్రంథాలయ వారోత్సవాలకు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రిన్సిపాల్ మేడం గారికి, ఉపాధ్యాయులకు, వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో అనంతరం ఈ కార్యక్రమంకు విచ్చేసిన ముఖ్యాతిథుల చేత 57వ జాతీయ గ్రంథాలయ వరోత్సవాలలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్‌పిడిఓ. ఎ.వి. రంగారావు , ఎమ్. ఈఓ.లు శ్రీ కృష్ణ మోహన్ ఎమ్. వెంకటేషు , ఈఓఆర్ డి విజయశేఖర్ నాయుడు కెజిబివి. ప్రిన్సిపాల్ శ్రీమతి వాణి శ్రీ పంచాయతీ సెక్రటరీ ఎస్. రిజ్వానా బేగం గ్రంథాలయ పాఠకులు, మండల ప్రజలు పాల్గొన్నారు

# నేడు వరల్డ్ సిఓపిడి డే..

## డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ అలర్జీ స్పెషలిస్ట్ కిమ్స్ సవీర, అనంతపురం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది సిఓపిడి గురించి అవగాహన లేకుండా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ సిఓపిడి వల్ల ఇబ్బంది పడుతున్నవారు ఎవరు ? ఈ వ్యాధి గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.



**సిఓపిడి అంటే ఏమిటి?**

కానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఓపిడి) అనేది ఊపిరితిత్తుల నుండి వాయుప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. అలాగే ఊపిరితిత్తుల పరేన్చైమా (అల్వియోలీ) మరియు రక్త నాళాల నాశనం/నష్టం కలిగిస్తుంది. ఊపిరితిత్తులు కాలక్రమేణా మరింత దెబ్బతినడంతో, శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. సిఓపిడి అనే పదం దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ (బ్రోన్చియల్ ట్యూబ్స్ యొక్క వాపు) మరియు ఎంఫిసెమా (గాలి సంచులకు నష్టం) కూడా కలిగి ఉంటుంది.

**సిఓపిడి ఎంత సాధారణమైనది? ఇది ప్రమాదకరమా?**

సిఓపిడి ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మరణాలకు మూడవ ప్రధాన కారణం మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో తక్కువ-ఆదాయ దేశాలలో మరణాలు సర్వసాధారణం. ప్రపంచంలో ప్రస్తుతం 384 మిలియన్ల సిఓపిడి కేసులు ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో సిఓపిడి భారం పెరుగుతుందని అంచనా వేయబడింది. ఏటా దాదాపు 30 లక్షల మంది మరణిస్తున్నారు. "ప్రపంచ సిఓపిడి డే" , దాని థీమ్ ఏమిటి? ప్రతి సంవత్సరం నవంబర్ 3వ బుధవారం ప్రపంచ సిఓపిడి దినోత్సవంగా పాటిస్తారు. ఈ సంవత్సరం ప్రపంచ సిఓపిడి దినోత్సవం యొక్క 2024 థీమ్ "మీ ఊపిరితిత్తుల పనితీరును తెలుసుకోండి." ప్రపంచ సిఓపిడి దినోత్సవం నవంబర్ 20న జరుగుతుంది. ఈ సంవత్సరం థీమ్ ఊపిరితిత్తుల పనితీరును కొలిచే ప్రాముఖ్యతను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, దీనిని స్పిరోమెట్రీ అని కూడా పిలుస్తారు. స్పిరోమెట్రీ అనేది నిర్ధారణకు ఒక సమగ్ర సాధనం అయినప్పటికీ సిఓపిడి, ఇది జీవితాంతం ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కొలవడానికి కూడా ఉపయోగపడుతుంది వయస్సు మరియు ప్రమాద కారకాలపై ఆధారపడి తీవ్రమైన ఇన్ఫెక్షన్లను నివారించడానికి ఇన్ఫ్లుఎంజా , న్యుమోకాకల్ వ్యాక్సిన్‌తో టీకాలు వేయడం అవసరం.

# ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## -ఎన్ఎంయు డిపో కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

హిందూపురం మేజర్ న్యూస్: ఆర్టీసీ డిపోలో నెలకొన్న అనేక సమస్యల పైన ఈనెల 4వ తేదీన డిపో మేనేజర్ కి ఎన్ఎంయు కమిటీ ఆధ్వర్యంలో మెమొరండం అందజేశారు. అయినప్పటికీ డిపో మేనేజర్ స్పందించకపోవడంతో మంగళవారం, బుధవారం రెండు రోజులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేయవలెనని హిందూపురం డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ పిలుపు ఇవ్వడం జరిగినది. అందులో భాగంగా ఉద్యోగులు మంగళవారం ఉదయం ఐదు గంటల నుంచి ఎర్రబాడ్జీలు ధరించి విధులకు హాజరై 11 గంటలకు గ్యారేజ్ గేటు వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జోనల్ కమిటీ మెంబర్ భారతి , రీజినల్ వైస్ ప్రెసిడెంట్ వలి సాబ్ , డిపో కార్యదర్శి రంగనాథ్ , డిపో చైర్మన్ కిరణ్ కుమార్ , డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ సి. వెంకటేష్ , గ్యారేజ్ కార్యదర్శి రవికుమార్ , పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరైనారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు



మాట్లాడుతూ డ్రైవర్లకు పని భారం పెంచుతూ అక్రమంగా నెల్లూరు వరకు ఉన్న సర్వీసును ఒంగోలుకు పెంచి డ్రైవర్లకు విశ్రాంతి లేకుండా చేశారని కావున ఒంగోలు లింకును వెంటనే తొలగించాలని, అదేవిధంగా హిందూపురం నుంచి బెంగళూరుకు నడుపుతున్న అన్ని సర్వీసులను రద్దు చేసి ఉండడంవల్ల అటు ప్రయాణికులకు ఇటు సీనియర్ కండక్టర్లకు చాలా ఇబ్బందికరంగా ఉందని కావున వెంటనే బెంగళూరు సర్వీస్ లను పునరుద్ధరించాలని, రద్దు చేసిన విజయవాడ, బళ్లారి, బెంగళూరు ,కర్నూలు, పావుగడ, కడప ,ప్రొద్దుటూరు, చెక్ పోస్ట్ తదితర సర్వీసులను పునరుద్ధరించాలని, రీజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల నిర్వహిస్తామని హెచ్చరించారు.



# ఆరోగ్య సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

## డిఎంహెచ్ఓను కోరిన హంస అసోసియేషన్ సభ్యులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న వివిధ క్యాడర్ల సిబ్బంది సమస్యల గురించి అనంతపురం జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబి దేవికి ఏపి హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ (హంస) అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. వేణుగోపాల్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , జీవో నెంబర్ 143 , 32లను రద్దు చేసి రీడిప్లాయిమెంట్ రద్దు చేయాలన్నారు. గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల్లో పనిచేయుచున్న ఏ.ఎన్.ఎంలకు వైద్య ఆరోగ్య శాఖ విధులకు మాత్రమే కేటాయించి, ఇతర విధులను రద్దు చేయాలన్నారు. ఎన్. హెచ్. యమ్ ఉద్యోగులు ఎఫ్ఆర్ఎస్ ఆధారంగా కోత విధించిన జీతాలను వెంటనే మంజూరు చేయాలని ఎఫ్ఆర్ఎస్ ఆధారిత కాకుండా జీతాలు ఇవ్వాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో పని చేయుచున్న ఏ.ఎన్.ఎంలకు సూపర్వైజర్లకు, ల్యాబ్ టెక్నీషియన్లకు, ఫార్మసిస్ట్‌లకు స్టాఫ్ నర్సులకు, యూనిఫామ్ అలవెన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వార్డు సచివాలయాలు , గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న ఏ.ఎన్. ఎంలకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలన్నారు. పి.హెచ్. సిలలో లబోరేటరి 63 రకాల పరీక్షలు పరీక్షలు చేయడానికి తగిన ఇన్‌ఫ్రాస్ట్రాక్షర్ కల్పించాలి. ప్రతి పి.హెచ్.సికి, ల్యాబ్‌లకు రిఫ్రిజిరేటర్ వెంటనే సప్లై చేయాలన్నారు. జిల్లాలో క్యాడర్‌లో పని చేస్తున్నా అన్ని క్యాడర్ లకు సంబంధిశీచి సీనియార్టీ జాబితాను వెంటనే విడుదల చేయాలని ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్ ద్వారా వెంటనే భర్తీ చేయాల న్నారు. ప్రతి పి.హెచ్.సికి కావాలసిన అన్ని రకాల రిజిస్టలను వెంటనే సప్లయి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ కు సంబందించి తగిన ఇన్‌ఫ్రాస్ట్రాక్షర్ కల్పించాలన్నారు. వైద్య సిబ్బందిపై యాపులు ఒత్తిడి తగ్గించాలన్నారు. వైద్య సిబ్బంది సెలవుల గురించి క్లారిఫికేషన్ ఇవ్వాలన్నారు. జిల్లా లోని వైద్య సిబ్బందికి క్షేత్రస్థాయి పర్యటన చేయుటకు గాను ఎఫ్. టీ. ఏ లు , టీ. ఏ బిల్లులు చేయాలన్నారు. పై సమస్యలు పరిష్కరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి డిమాండ్‌తో కూడిన పత్రాన్నీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సిటీ యూనిట్ అధ్యకుడు కుళ్ళయి బాబు, కార్యదర్శి భక్తర్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర, ఈశ్వరయ్య, గిరిధర్ రెడ్డి, సింగనమల తాలూకా అధ్యక్షుడు నల్లప్ప జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేంద్ర బాబు, లోకేశ్వర్ రెడ్డి, నూరి పర్వీన్, సుదర్శన్ రెడ్డి, పాల్గొన్నారు.

# వ్యాయామ ఉపాధ్యాయుని మృతికి శ్రద్ధాంజలి

హిందూపురం మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రొద్దంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, ఈ మధ్యనే రోడ్డు ప్రమాదంలో మరణించిన రమేష్ , వారి కుమార్తె కుమారి భవితల ఆత్మకు శాంతి కలగాలని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, సత్య సాయి జిల్లా అధ్యక్షులు బి.శివకుమార్ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని ఎంజీఎం పాఠశాల ఆవరణంలో నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ మంచి వ్యాయామ ఉపాధ్యాయుడు, బాగా పనిచేసే మనస్తత్వం కలవాడు, జోనల్ గ్రిక్స్ కూడా నిర్వహించేవాడని, కూతురు భవిత కూడా మంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకుందని ఇలా ఒకేసారి ఇరువురు రోడ్డు ప్రమాదంలో చనిపోవడం ఆ కుటుంబానికి నిజంగా చాలా తీరనిలోటే, ఆ లోటును భర్తీ చేయడం ఎవరివల్ల కాదనే విషయం కూడా తెలుసు మనందరికీ,వారి కుటుంబానికి ఏ సమస్య వచ్చినా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, సత్య సాయి జిల్లా తరఫున మేము అండగా ఉంటామని భరోసా తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు శివకుమార్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు లోకనాథ్, ఎస్జిఎఫ్ సెక్రటరీ మొరార్జీ యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో రైతు మృతి..



నల్లమాడ, మేజర్ న్యూస్ : వ్యవసాయాన్ని నమ్ముకొని పంటల సాగు చేయడానికి లక్షల రూపాయలు అప్పులు కుప్ప చేసిన చేసిన అప్పులు ఎలా తీర్చాలో మదన పడుతూ మనస్థాపం చెంది తన వ్యవసాయ తోటలోని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లమాడ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నల్ల మాడ పంచాయతీ లోని కొంద్రవారిపల్లి గ్రామానికి చెందిన మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి (48) వ్యవసాయ బోరు బావులు మామిడి తోటలు కోసం అధిక పెట్టుబడులు వెచ్చించి జరిగిందని పంటలు చేతికి రాక వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించడం జరిగిందన్నారు. చేసిన అప్పులు తీర్చే దానికి మరో మార్గం లేక మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నడని తండ్రి పెద్ద గంగిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సుధాకర్ రెడ్డి పురు గుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడన్న విషయం తెలుసుకున్న స్నేహితులు, శ్రేయోభిలాషులు బంధువులు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలివెళ్లి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృత దేహానికి పంచానామ అనంతరం కదిరి నుండి స్వగ్రామం కొంద్రవారిపల్లెకి మృతదేహాన్ని తీసుకు రావడంతో గ్రామానికి పార్టీలకతీతంగా తరలివెళ్లి మిత్రుని చివరి చూపు చూసేందుకు అధిక సంఖ్యలో తరలి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతునికి కుమారుడు, తండ్రి గంగిరెడ్డి,తమ్ముడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ దాదాపీరా తెలిపారు.

## వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో ఉపాధ్యాయులను నియమించాలి.. ఎస్‌టియు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రతి నెల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల స్థానం లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులను దృష్టి లో పెట్టుకుని తక్షణమే వర్క్ అడ్జస్ట్ మెంట్ పద్ధతి లో ఉపాధ్యాయులను నియ మించాలని డిఇఒ ఎమ్. ప్రసాద్ బాబు కి ఎస్టియు నాయకులు వినతి పత్రం సమర్పించారు. తక్షణమే నియమించక పోతే ఆ ప్రభావం 10 వ తరగతి ఫలితాలపై పడి విద్యార్థులకు నష్టం జరుగుతుందని, కావున ఎస్ టియు జిల్లా సంఘ పక్షాన ఆలస్యం కాకుండా ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. డిఇఒ స్పందిస్తూ తప్పకుండా నియమిస్తామని తెలియ చేసారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్. రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి. సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కె సూర్యుడు, ఉపాధ్యాయవాని కో కన్వీనర్ జి కిషోర్, సీనియర్ నాయకులు ఎ అజయ్ కుమార్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల పరిధిలోని నగరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేములపాడు ప్రాథమికోన్నత పాఠశాల యందు మంగళవారం తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 183 మంది విద్యార్థినీ విద్యార్థులలో 11 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. వారికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అంద చేస్తామన్నారు. అవసరమైన పిల్లలకి కంటి మందులు ఉచితంగా అందచేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై కుళ్ళాయప్ప, వై శ్రీనివాసులు, బేబీ శారద, వేములపాడు హెచ్ ఎమ్ గాయత్రి ఉపాధ్యాయులు గోవర్ధనగిరి తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## సీపీఐ సీనియర్ నాయకురాలు డి.శకుంతలమ్మ మృతి

### – సంతాపం తెలియజేసిన సీపీఐ, సీపీఎం నాయకులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సీపీఐ సీనియర్ నాయకు రాలు, ఏఐటీయూసీ మాజీ జిల్లా అధ్యక్షురాలు డి.శకుంతలమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం నగరంలోని సంగమేశ్వర సర్కిల్లోని తన నివాసంలో మృతి చెందారు. శకుంతలమ్మ మృతికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకు నిలిచిన శకుంతలమ్మ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె పార్థవదేహాన్ని మెడికల్ కాలేజీకి విద్యార్థుల పరిశోధన కోసం ఇవ్వాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయమన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి తరఫున శకుంతలమ్మ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ శకుంతలమ్మ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన భర్త బ్నుషేంద్ర బాబు కుటుంబ సభ్యులతో దశాబ్దాల కాలాల పాటు కమ్యూనిస్టుపార్టీ, ఏఐటీయూసీలో పనిచేశారన్నారు. సిపిఐలో పెద ప్రజలు, కష్టజీవులకోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. శకుంతలమ్మ నేటికీ ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్నారని, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.



**సీపీఐ జిల్లా సమితి సంతాపం**

సీపీఐ సీనియర్ నాయకురాలు, మహిళా సమాఖ్య, ప్రస్తుతం ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులుగా డి.శకుంతలమ్మ ప్రజా సేవకు తమ జీవితాన్ని అంకితం చేశారని, ఆమె మరణం సీపీఐకి తీరని లోటని జిల్లా సిపిఐ కార్యదర్శి సి. జాఫర్. సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి. మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు జె. రాజారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఐ. రవీంద్రనాథ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా, రైతు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ, ఏఐటీయూసీ చేపట్టిన పోరాటాల్లో ఆమె చురుగ్గా పాల్గొన్నారని వారు తెలియజేశారు.

**శకుంతలమ్మ మృతికి సీపీఎం సంతాపం**

సిపిఐ సీనియర్ నాయకురాలు శకుంతలమ్మ మృతిపై సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సంగమేష్ సర్కిల్ వద్ద శకుంతలమ్మ నివాసంలో ఏర్పాటుచేసిన పార్థివదేహాన్ని వారు సందర్శించి నివాళులర్పించారు. శకుంతలమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారు మాట్లాడుతూ శకుంతలమ్మ సిపిఐ అనంతపురం జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలుగా చేసిన పోరాటాలు ఆదర్శనీయమన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకు నిలిచిన శకుంతలమ్మ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. తాను యావజ్జీవితాన్ని ప్రజలు, మహిళలకోసం కృషి చేసిన శకుంతలమ్మ జీవితం ధన్యమనికొనియాడారు.

## కందిలో మారకమచ్చలపురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

### – ఏడిఏ ఎం.రవికుమార్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన కందిపంటను ఆశిస్తున్న మారమాచ్చలపురుగును మొగ్గదశలోనే రైతులు గుర్తించి వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ ఎం.రవికుమర్ సూచించారు. మంగళవారం అనంతపురము రూరల్ మండలం కురుగుంట, సజ్జలకాలవ రైతు సేవా కేంద్రాల పరిధిలోని పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏడిఏ రవికుమర్ హాజరై మాట్లాడుతూ కంది,శనగ పంటలలో ఆశించిన పురుగులు ,తెగుళ్ల గుర్తించి వాటికి నివారణకు సూచనలు ఇచ్చారు. ఖరీఫ్ కంది పంటలో ఎక్కవుగా మారకమాచ్చలపురుగు నివారణ కోసం ఆసిఫేట్ 1.5 గ్రామ్స్‌కు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.మారక మచ్చల పురుగు పూత ,లేత కాయలు,ఆకులను గూడుగా చేసుకుని తింటా యని, కాయను రంధ్రం చేసుకుని కాయాలోపల తింటూ ఉన్నాయన్నారు. మొగ్గ దశలోనే పురుగు నివారణ కోసం ఒక లీటర్ 10,000 పి పి యం వేప నూనెను 200 ఎంఎల్ తీసుకుని ఒక ఎకరాకు తగు నీటిని కలిపి పిచికారి చేయడం ద్వారా పురుగును నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో వ్యవసాయధికారి జె. శశికళ, హెచ్‌ఈవో రామాంజినేయులు, ఎఈవో బి. మురళీకృష్ణ,రైతు సేవా కేంద్రం సహాయకులు సంధ్య , ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, టీడీపీ నాయుకులు నారాయణస్వామి, నారాయణ, ఓబుళపతి, ఓబులేసు, జయరాంనాయుడు, వెంకటేష్, సాయి,పరమేష్, రాముడు, పూజారి నారాయణ,తిరుపతినాయుడు, రైతు సోదరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

లేపాక్షి, మేజర్ న్యూస్ : ఇటీవల వైయస్సార్ కడప జిల్లాలోని రెండిక్షేత్రంలో జరిగిన జోన్ 4 గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో మండల పరిధిలోని నాయన పల్లి గ్రాస్ సమీపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. వివరాలలోకెళితే "జావిలెన్ త్రో లో"జోనల్ లెవెల్ లో మొదటి బహుమతి, చెస్ జూనియర్స్ రన్నర్ అప్, జోనల్ లెవెల్లో లాంగ్ జంప్ లెవెల్ లో రెండవ ప్లేస్ విజయం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు ప్రిన్సిపాల్ మంజునాథ్ బాబు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంచి క్రీడా స్ఫూర్తితో దిద్దినటువంటి పీఈటీలు పవన్ మల్లికార్జున కూడా అభినందించారు.



## జిల్లా బిసి కార్పొరేషన్ ఈడీని కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం మంగళవారం అనంతపురం జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బీసీల సంక్షేమానికి కృషి చేస్తారని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లుగా అంగనమాలకు చెందిన కొండన్న ఎంపిక చేశారని ఆయన ఎంపిక అభినందనీయమని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రేగాటి కొత్తూరు ఓబులేష్, మంగలి మహాసభ జాతీయ కన్వీనర్ ప్రసాద్ తెలిపారు . కార్యక్రమంలో నాయ కులు నారాయణ స్వామి, రఘునాథ , జయరాం, జగన్, రామాంజనేయులు, సాయి గణేష్ ,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కార్మికులు

**– బకాయి వేతనాలు అందించాలని డిమాండ్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం MRPS ఆధ్వర్యంలో అదనపు కార్మికుల నాలుగు నెలల బకాయి వేతనాల కోసం నగరపాలక సంస్థ కమిషనర్ గారిని కలవడం జరిగింది. ఎం ఆర్ పి ఎస్, మున్సిపల్ కార్మికులకు మద్దతుగా సీఐటీయూ ఏఐటీయూసీ ఎంఆర్పిఎస్ నాయకత్వం కలిసి మున్సిపల్ నగరపాలక కమిషనర్ గారితో చర్చించడం జరిగినది , అదనపు కార్మికులకు కోవిడ్ మలేరియా గార్బేజ్ క్లాప్ ఆటో డ్రైవర్లకు బకాయి ఉన్న 4, నెలల జీతాలకు సంబంధించి అదనపు కార్మికులకు జీతాలు సి ఎఫ్ ఎం ఎస్ పెట్టడం కరెక్ట్ కాదు అదనపు కార్మికులకు కాంట్రాక్టు పద్ధతి ద్వారా వారికి జీతాలు సకాలంలో అందజేయాలి అలా కాకుండా సి ఎఫ్ ఎం ఎస్ లొ పెట్టడం వలన అదనపు కార్మికుల కుటుంబాలు ఎంత ఇబ్బందులు పడతారో ఒక్కసారి గమనించాల్సిందిగా తెలియజేస్తూ సి ఎఫ్ ఎం ఎస్ అధికారులతో తక్షణమే మాట్లాడి మూడు నెలల బకాయి జీతం కార్మికుల అకౌంట్లో పడే విధంగా ఏర్పాటు చేయాలని అలాగే అక్టోబర్ నెల జీతం సంబంధించి చెక్కు చేయించాలని తెలియజేయడం జరిగినది , ఇప్పుడు జరిగే కౌన్సిల్ సమావేశంలో అదనపు కార్మికులకు, గత ప్రభుత్వంలో 16 రోజులు సమ్మె పోరాటంలో భాగంగా పాలకవర్గం,, మున్సిపల్ ఉన్నతాధికారులు ఇచ్చిన హామీ మేరకు 15, 000/-రూపాయల వేతనంతో పాటు ఈపీఎఫ్ ఈఎస్ఐ, ,,కట్టే విధంగా అజెండాగా చేర్చాలని కమిషనర్ కి



తెలియజేయడం జరిగినది, నగరపాలక సంస్థ కమిషనర్ స్పందిస్తూ సి ఎఫ్ ఎం ఎస్ లో ఉన్న మూడు నెలల జీతాలకు సంబంధించి పై అధికారులతో మాట్లాడి వెంటనే కార్మికుల అకౌంట్లోకి జమ ఎలా ఏర్పాటు చేస్తానని, లిఅక్టోబర్ నెల కు సంబంధించిన ఒక నెల జీతం అకౌంట్ సెక్షన్ సంబంధించి విజయ్ కుమార్ ని పిలిపించి వెంటనే చెక్కు నాయకత్వం ముందర రెడీ చేయించడం జరిగినదిలి, అదనపు కార్మికులకు 15 ,000/-వేల రూపాయలతో పాటు ఈపీఎఫ్ ఈఎస్ఐ కట్టే విధంగా కంసుల్ సమావేశంలో అజెండగా పొందుపరస్తానని హామీ ఇవ్వడం జరిగినది , ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు , ఎమ్మార్పీఎస్ నగర కార్యదర్శి ఎం నల్లప్ప, నగర అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు ఆది, ఎం ఆర్ పి ఎస్ మందకృష్ణ మాదిగ మధు, అదనపు కార్మికులు పాల్గొనడం జరిగినది.

# ఎంపీపీ చొరవతో తీరిన వసతి గృహ సమస్యలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ సూచించడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు వసతి గృహ సంక్షేమ అధికారి సులోచన తెలిపారు. స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో సుమారు 150 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారని, వారికి అవసరమైన మేర తాగునీరు, వారి నిత్య అవసరాలకు, వసతి గృహ నిర్వహణకు అవసరమైన మేర నీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని, వాటితో పాటు వసతి గృహ ఆవరణలో ఉన్న గుట్ట కారణంగా విషపు కీటకాలు సంచరించడంతో విద్యార్థులు భయాందోళనకు గురి అయ్యే వారిని, భారీగా పెరిగిన చెట్టు కొమ్మలు విద్యుత్ తీగలు తరచూ వాటితో పాటు విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ దృష్టికి తేగా ఆయన సత్వరమే స్పందించి విద్యార్థుల, వసతి గృహ నీటి అవసరాలు తీర్చడానికి గతంలో మరమ్మత్తుకు నోచక మూలపడిన చేతి పెంపును రిపేరీ చేయించి దానికి హ్యాండిల్, తదితర పరికరాలు అమర్చారన్నారు. అలాగే ఆవరణలో ఉన్న గుట్టను తొలగించడం,



చెట్టు కొమ్మలను తొలగించడం, విద్యార్థుల సౌకర్యార్థం ఆరో ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు సి ఐ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

**– నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలకప్ప**

**– సోషల్ మీడియా కన్వీనర్లు, కో కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం**

**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా పై అవలంబిస్తున్న అక్రమ కేసులకు భయపడే పరిస్థితి లేదని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సోషల్ మీడియాపై అవలంబిస్తున్న అక్రమ కేసులు వైఎస్ఆర్సిపి కన్వీనర్, కో కన్వీనర్లు పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలని ఎప్పటికప్పుడు ఎండగడుతూ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడం తప్పా అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలే కానీ వైఎస్ఆర్సిపి కన్వీనర్లపై కక్ష సాధించు చర్యలకు దిగడం సరికాదన్నారు. ఈ అక్రమ కేసులపై వైఎస్ఆర్సిపి కన్వీనర్లు భయపడవద్దని ఈరలక్కప్ప తెలిపా రు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిన కన్వీనర్లకు, కో కన్వీనర్లకు, నాయకులకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అండగా నిలబడుతుందని నియోజకవర్గ సమన్వయకర్త ఈ ర లక్కప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ మధుసూధన్, మడకశిర రూరల్ కన్వీనర్ హరి ప్రకాష్ రెడ్డి, కో కన్వీనర్ లు, వైయస్సార్సీ పి నాయకులు, సికందర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## హిందూపురం ఎంపీని కలిసిన జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు



మడకశిర, మేజర్ న్యూస్: హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి ని మంగళవారం రోద్దం మండలం మరువపల్లి గ్రామం లో ఆయన గృహంలో జిల్లా టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా మురళి తమ్ముని కుమారుని నామకరణ ఆహ్వాన పత్రికను ఎంపీ పార్థ సారథి కి అందజేస్తూ, నామకరణ , కేశఖండన కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. అనంతరం తప్పకుండా కార్యక్రమాలకు హాజరవుతానని మురళికి ఎంపీ పార్థసారథి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## సత్యసాయి జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి బాబా 99 వ జన్మదిన సందర్భముగా పుట్టపర్తి లో ఎర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరములను శ్రీ సత్య సాయి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మంజువాణి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందించు వైద్య సేవలు, గురించి ఆరా తీశారు. వైద్య శిబిరంలో చేస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి ప్రజలు ఉచిత వైద్య సేవలు వినియోగించు కొనవలెనని, తెలియచేశారు .ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తి గత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు .ఈ కార్యక్రమంలో వైద్యాధికార్లు జ్యోత్స్న,దీప్తి, నారాయణ రెడ్డి, కళ్యాణ శృతి సామజిక ఆరోగ్య అధికారి నగేష్, ఆరోగ్య కార్య కర్త అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాల గొంది గ్రామంలో నీటి కటకట

మడకశిర మేజర్ న్యూస్: వేసవికాలం ప్రారంభం కాకముందే ఆముదాల గొంది గ్రామస్తులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. భూగర్భ జలాలు అడుగంటి దాహం కేకలు వేస్తున్నాయి.నీటి సమస్యతో స్థానికులు సతమతమవుతున్నారు. చుక్క నీటి కోసం రాత్రింబవళ్లు జాగరణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.మరి రోజు కూలీలకు వెళ్లే వారి పరిస్థితి మరి దారుణంగా మారింది. కూలి పనులకు వెళితే గాని పూట గడవని రోజు



కూలీలు. వచ్చే అరకొర నీరు కోసం పనికి వెళ్లకుండా రోజంతా నీటి కోసం ఎదురుచూడాల్సి వస్తుంది.ఇదిలా ఉండగా ఆ వచ్చే అరకొర నీరు కూడా పైపులైను సరిలేఖ ఎక్కడికక్కడ లీకేజీలు అయి నీరు వృధాగా మధ్యలోనే వెళ్లిపోతున్నాయని మా వరకు గ్రామంలోకి చేరడం లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైపులైను మరమ్మత్తులు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను గ్రామస్తులు కోరుచున్నారు.

## ఇంద్రసేనారెడ్డిపై గుడిబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




గుడిబండ మండలం న్యూస్:భీమవరపు ఇంద్రసేనారెడ్డి పై గుడిబండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్. సమాజంలో గౌరవ స్థానాల్లో ఉన్న వ్యక్తులపై అసభ్య పదజాలంతో మార్ఫింగ్ ఫోటోలతో అసభ్య వ్యాఖ్యలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న భీమవరపు ఇంద్రసేనారెడ్డి పై తక్షణమే కేసులు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా శ్రీ సత్యసాయి జిల్లా గుడిబండ మండలం పోలీస్ స్టేషన్ నందు సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ విజ్ఞప్తి చేయడం జరిగింది ఆయనతో పాటు జిల్లా వీరశైవ లింగాయత్ సాధికార అధ్యక్షుడు దుర్గేష్,మారుతి, నాగరాజు,రమేష్ లు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలో మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 107వ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్. శ్రీహరి



ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. 1969లో బ్యాంకుల జాతీయకరణ ద్వారా సామాన్యులకు ఆర్థిక అవకాశాలు కల్పిం చారని తెలిపారు. గరీబీ హటావో నినాదంతో పేదల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు భారతదేశంను ఆహార భద్రత కలిగిన దేశంగా మార్చారన్నారు. ఐరన్ లేడీగా ముద్ర వేసుకుని కోట్లాది మంది భారతీయులకు ఇందిరాగాంధీ స్ఫూర్తిదాత అని నేటితరం యువత ఇందిరాగాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదరవలి, ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్న వారిలో ఉన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో సామాజిక వేడుకలు

### – హాజరైన రీజినల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగరంలోని ఖాజా నగర్ లో మూడవ సెక్టార్ ఉన్న అంగన్వాడీ కేంద్రంలో సామాజిక వేడుకల కార్యక్రమాన్ని మంగళ వారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి స్త్రీ శిశువు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ పి రోహిణి, జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సామాజిక వేడుకలు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థులలో తమ సంస్కృతి సాంప్రదాయాల పరిచయం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అన్నప్రాసన నామకరణం తదితర సామాజిక వేడుకలను నిర్వహించారు. చిన్నారులకు విద్యాబుద్ధులను నేర్పి వారితో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లలితమ్మ, సూపర్వైజర్ విష్ణువర్ధిని, అంగన్వాడి టీచర్ లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడు వ్యాయామ విద్య స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడులో అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాలకు సంబంధించి వ్యాయామ విద్యకు సంబంధించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి మూడు మండలాల నుండి దాదాపు 20 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఎజెండా మేరకు వ్యాయామ విద్యకు సంబంధించి చర్చించారు. సమావేశంలో ఇటీవల మరణించిన వ్యాయామ ఉపాధ్యాయ మిత్రుడు రమేష్, వారి కుమార్తె సాయి భవిత ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషములు మౌనం పాటించారు. ఈ మధ్యకాలంలో అనంతరం జిల్లాలో అభివృద్ధి చెందుతున్న రగ్బీ క్రీడ ను పరిచయం చేయడానికి అనంతరం జిల్లా రగ్బీ సంఘ సభ్యులు శంకర్, సుమంత్, తమిళనాడు కోచ్ నోయల్ ఎడ్వర్డ్ రగ్బీ క్రీడకు సంబంధించిన స్కిల్స్, క్రీడా నియమాలను తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు సాంబశివుడు, మండల విద్యాధికారి మల్లికార్జున, కేశవయ్య కాంప్లెక్స్ కోఆర్డినేటర్లు ఎన్. కేశవమూర్తి, బి. రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు.

## జాతీయ కబడీ పోటీలకు మంగళకర విద్యార్థిని ఎంపిక..



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : నవంబర్ 29 నుండి డిసెంబర్ రెండు వరకు జరిగే సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు మంగళకర విద్యార్థిని ఎంపికైనట్లు మంగళకర ఎడ్యుకేషన్ ట్రస్టీ సురేష్ కుమార్ తెలిపారు. పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లిలోని మంగళకర డిగ్రీ కళాశాలలో బి.కాం. తృతీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థిని ధరణి ,సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ టీమ్కు ఎస్కే యూనివర్సిటీ తరపున ఎంపికయింది. ఈ నెల (నవంబర్) 29, నుండి 2 వ తేది వరకు తమిళనాడులోని అళిగప్ప యూని వర్శిటిలో జంగే సౌత్ జోన్ కబడ్డి పోటీలలో అనంతపురం ఎస్.కె యూనివర్శిటీ తరపున ఎంపికైంది.ఈ సందర్భంగా, మంగళకల విద్యా సంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్ , ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆర్యప్రకాష్ ఏ ఓ జయచం ద్రారెడ్డి , ప్రిన్సిపాల్ రమేష్ బాబు అధ్యాపక బృందం పీ డి శ్రీనివాసులు విద్యార్థినిని అభినందించారు.

# భయం గుప్పిట్లో భక్తరహల్లి గ్రామ ప్రజలు

**-నేలను తాకుతున్న 11 కెవి విద్యుత్ స్తంభం -జాతర జరిగే ప్రదేశంలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం**

**- స్తంభాన్ని పడిపోకుండా తాడుతో కట్టిన వైనం - అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోతున్న గ్రామ ప్రజలు**





**మడకశిర, మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుం టున్న విషయం తెలిసిందే. విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి ఎన్నో ప్రమాదకర సంఘటనలు అధికా రులకు తెలిసినప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. మండలంలో అనేక విద్యుత్ ప్రమా దాలు జరిగి ప్రజలు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న కూడా అధికారుల వైఖరి మారడం లేదు. మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన భక్తరహల్లి మరియు జిల్లెడగుంట జాతర ల సందర్భంగా భక్తర హల్లి గ్రామంలో ప్రధాన రహదారిలో ఉన్న వంక వద్ద లెవెన్ కె.వి విద్యుత్ స్తంభం గతంలో వాలిపోయి వైర్లు చేతికందే స్థాయిలో ఉండడం అధికారుల నిర్లక్ష్య వైఖరి ధోరణికి చక్కటి ఉదాహరణ గా చెప్పుకోవచ్చు. గతంలో ఈ విద్యుత్ స్తంభం సమస్యకు తాత్కాలిక పరిష్కారంగా ఓ చెట్టుకు స్టే వైర్ ద్వారా కట్టి అధికారులు చేతులు దులుపుకున్నారు. కానీ ఇప్పటికి ఆ స్తంభం ఆ కట్టిన స్టే వైరు పైన ఆధారపడి ఉందని, ఏ క్షణాన ఏమి జరుగుతుం దో అని స్థానిక ప్రజలు భయ ఆందోళనలకు గురవుతున్నారు. డిసెంబర్ లో జరిగే జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన భక్తరహల్లి జాతర ప్రారంభం అవుతుండడం ద్వారా అధికారులు మాత్రం ఈ సమస్య కు పరిష్కారం చూపకుండా కాలయాపన చేయడం ద్వారా ప్రజలకు, జాతరకు వచ్చే భక్తులకు పెను ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. జాతరకు లక్షల్లో భక్తులు తరలివస్తారని, ఆ జన సందోహంలో భక్తులు ఎక్కడకక్కడే పొలాల్లో కానీ, రహదారిలో కానీ నిలబడతారని , అటువంటి సమయాలలో మీ ఊగే విద్యుత్ వైర్లు కింద పడే అవకాశం లేకపోలేదని స్థానిక ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఆ నేలకొరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి వేరొక నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి, జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అపాయం లేకుండా చూడాలని స్థానిక ప్రజలు అధికారులను కోరారు.

# హరీష్ పాఠశాలలో ఘనంగా కార్తీక మాస వనభోజనాలు



**కదిరి రూరల్ ,మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహి ళలు ఉసిరి చెట్టు చుట్టూ దీపాలు వెలిగించి పూజలు చేశారు. సరస్వతి దేవి ఆలయంలో పూజారి ప్రసాద్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హరీష్ స్కూల్స్ అడ్వైజర్ యం.యస్. ప్రశాంత్, ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడా వర ప్రసాద్, కార్యదర్శులు మాదాలం ఆనంద్ బాబు, కోశాధికారి వంకధార జనార్దన్ గుప్తా తదితరులు మాట్లాడుతూ కార్తీక పురాణాన్ని అనుసరించి మొట్ట మొదటగా నైమిశారణ్యంలో మును లందరూ వన భోజనాలు చేశారని, అప్పటి నుండి ఈ వేడుక కొనసాగు తోందని తెలిపారు. శ్రీకృష్ణ బలరాములు గోప బాలురతో కలిసి వనభోజనాలు చేసినట్లు భాగవ తంలో ఉందని స్పష్టం చేశారు. ఉసిరి, వేప, రావి మర్రి, మద్దిచెట్లు దేవతా స్వరూపాలని, ఏ చెట్టు నీడలో భుజించిన ఆరోగ్య ఫలం దక్కుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రకృతిని సమగ్రంగా కాపాడు కుంటే ఆ ప్రకృతి మనల్ని సర్వదా కాపాడుతుందన్నారు. ఇదే సందర్భంలో మహిళలు, చిన్నారులతో సరదాగా ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా భాష్యం విద్యా సంస్థల ప్రీమియర్ లీగ్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో భాష్యం విద్యాసంస్థల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను పి టి సి గ్రౌండ్ లో అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత అడిషనల్ ఎస్పీ మల్లికార్జున వర్మ, సుగుణమ్మ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ హాజరై భాష్యం విద్యాసంస్థలు నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించి పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న భాష్యం సంస్థల యాజమాన్యాన్ని ప్రశంసించారు. టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించి ఒక ఓవర్ క్రికెట్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. విద్యార్థులకు క్రమశిక్షణ క్రీడలు రెండూ రెండు కనులు లాంటివని క్రికెట్ ను క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఆటలలో గెలుపోటములు సహజంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు, రాయలసీమ జోన్ జెడ్ఈఓ అనిల్ కుమార్, అనంతపూర్ జోన్ జెడ్ఈఓ రవి వర్మ, జెడ్ సి ఓ భార్గవి, ప్రిన్సిపల్ బాలకృష్ణ ప్రణీత అశోక్ కుమార్, హెచ్ఎంలు , పిఈటిలు, ఇతర సిబ్బంది పాల్గొని విజేతలను ట్రోఫీ , మెడల్స్ అందజేసి అభినందించారు.



## బుల్లసముద్రం గ్రామంలో రెవెన్యూ గ్రామసభ..



మడకశిర మేజర్ న్యూస్:మండలం లోని బుల్లసముద్రం గ్రామంలో మంగళవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు గ్రామసభ నందు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అర్జీల రూపంలో తమ యొక్క సమస్యలను తెలియజేయడం జరిగినది. ప్రజల సమస్యలు తెలుసుకున్న అధికారులు వారంలోపు తమ సమస్యలను పరిష్కరిం చగలమని అధికారులు అర్జీ దారులకు తెలియజేశారు ఈ గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మార్వో మరియు రెవెన్యూ అధికారులు మాజీ సర్పంచ్ జైపాల్ గ్రామ ప్రజలు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు





**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజక వర్గం కో ఆర్డినేటర్ యం.ఇ. కిఫాయాతుల్లా సారథ్యంలో మంగళవారం నాడు భారత దేశ మొదటి మహిళ మాజీ ప్రధానమంత్రి , భారత రత్న, ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక పట్టణంలోని పెనుకొండ రోడ్డులో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఉక్కు మహిళ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. అనంతరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ గా నూతనంగా నియమితులైన కిఫాయతుల్లాను కాంగ్రెస్ పార్టీ యువత వారి భుజాల మీద ఎత్తుకొని కేరింతలతో యువ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పులమతి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయురాలికి డాక్టరేట్



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పులమతి ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు బి శోభారాణికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి నుండి వృక్ష శాస్త్ర విభాగంలో డాక్టరేట్ లభించిందని ప్రొఫెసర్ పి సుజాతమ్మ మరియు ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల అనంతపురం ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రాజు పర్యవేక్షణలో "టాక్సానమిక్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ ఫ్రెష్ వాటర్ ఆల్గేఇన్ కర్నూల్ డిస్ట్రిక్ట్"అనే అంశము మీద పరిశోధన చేసి ప్రచురించిన పరిశోధక గ్రంథానికిగాను " పి హెచ్ డి" లభించినట్లు పర్యవేక్షకులు ప్రొఫెసర్ పి. సుజాతమ్మ తెలియజేశారు. పరిశోధనలో భాగంగా ఐదు పరిశోధక వ్యాసాలు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ జనరల్ లో ప్రచురించబడినవని తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయురాలు బి శోభారాణికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి

- పేకాట నిర్వహిస్తున్న ముగ్గురు అరెస్ట్
- 20,050రూపాయల నగదు స్వాధీనం

మడకశిర, మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న,మరియు పెనుకొండ సబ్ డివిజనల్ పోలీసు అధికారి వై. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల పరిధిలోని వైబిహల్లి గ్రామ శివారులలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై మంగళవారం రూరల్ సీఐ రాజకుమార్ తన సిబ్బందితో కలసి పేకాట శిబిరంపై మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాగా, మిగతా ఐదు మందిని తొందరలోనే పట్టుకుంటామని రూరల్ సీఐ రాజకుమార్ తెలిపారు. ఈ సదరు వ్యక్తులు ఆంధ్ర మరియు కర్ణాటక సరిహద్దు గ్రామాల వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో సదరు వ్యక్తుల నుండి 20,050 రూపాయల నగదు లభ్యం అయ్యిందని,అదేవిధంగా 52 మట్కా పేకాట ముక్కలను స్వాధీనం చేసుకొనీ సీజ్ చేశామన్నారు. ఆ సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని రూరల్ సీఐ రాజకుమార్ తెలిపారు.నియోజక వర్గ వ్యాప్తంగా ఎక్కడైనా మట్కా,జూదం ,అక్రమ కర్ణాటక మద్యం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలని రూరల్ సీఐ రాజకుమార్ ప్రజలకు సూచించారు. .ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజకుమార్,అసిస్టెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ ముత్యలప్పా,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మహిళా దినోత్సవం, దిశ చట్టంపైన అవగాహన



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు శాఖా గ్రంథాలయం నందు మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా దినోత్సవం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న వీర వనిత లు ఝాన్సీ లక్ష్మీబాయి గురించి మననం చేసుకోవడము జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆర్, మల్లికార్జున, మరియు గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు, పురప్రజలు, విద్యార్థినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సజ్జల దిన్నె గ్రామంలో మండల కార్యశాల నిర్వహణ

తాడిపత్రి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామంలో మండల అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మాజీ జిల్లా అధ్యక్షులు జంగం రెడ్డి, అంకాల రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పార్టీ బలోపేతం కావాలంటే మొట్టమొదటిగా బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ గ్రామంలో పోలింగ్ బూత్ లను ఏర్పాటుచేసి వాటికి అధ్యక్షులను సభ్యులను నిర్మించడం ద్వారా బూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేయొచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ రెడ్డి, చేనేత జిల్లా కన్వీనర్ నారాయణస్వామి, మండల ప్రధాన కార్యదర్శి శేషానంద రెడ్డి మందల శివ, బాల కంబగిరిగారు, శివ సంజీవ, నాగేశ్వర్ రెడ్డి అమర్నాథ్ బాబు, సుధాకర్ రెడ్డి, గంగరాజు, రామచంద్ర రెడ్డి, అనంత శివారెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.





## హెచ్ఎం సీనియార్టీ లిస్టులో తప్పిదాలను సవరించాలి..

- డిఈఓ ప్రసాద్ బాబుకు ఏపిటిఎఫ్ వినతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సీనియార్టీ లిస్టులో తప్పిదాలను సవరించి అర్హులకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తరఫున జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సి రాజుద్దీన్ ఆధ్వర్యంలో అనంతపురం డీఈవో ప్రసాద్ బాబు కి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ ఓబులేసు రాష్ట్ర కౌన్సిలర్ వెంకట రమణ పట్నం శ్రీనివాసులు జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప నాయకులు సాయప్ప రవీంద్ర తిరుపాలు సుహేల్ తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని కొడిమీ వద్ద ఈ నెల 18వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కనేకల్ మండలంలోని నాగేపల్లికి చెందిన రమేష్ అనే వ్యక్తి నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. ఈనెల 18వ తేదీన కొడిమి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతని పరిస్థితి పూర్తి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య సేవల కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## లేపాక్షిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



లేపాక్షి , మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఇటీవల టిడిపి పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద కుమార్, సీనియర్ టిడిపి నాయకుడు సూర్య ప్రకాష్, సీనియర్ టిడిపి నాయకుడు మంజు ,ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళుతూ ప్రస్తుతం ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు అయితేనేమీ, ఆంధ్ర రాష్ట్రానికి అభివృద్ధికి నమ్మకమైన నాయకుడిగా పేరుగాంచిన పార్టీ టిడిపిఅని ప్రస్తుతం టిడిపి ప్రభుత్వ విధి విధానాల గురించి అలాగే సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు ప్రమాదబీమా కూడా వర్తిస్తుందని తెలియజేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తాం



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామానికి చెందిన ఈ. సదాశివ రెడ్డి లేపాక్షి మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణములో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని పరిశీలించి తన వంతు విరాళంగా 25 వేల రూపాయల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు , సీనియర్ జర్నలిస్టు రాంప్రసాద్ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఆరవ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు రంగవల్లి-ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డిప్యూటీ మేయర్ వాసంతి సాహితి, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ కళ్యాణి పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సాయంత్రం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అతిథులుగా డిప్యూటీ మేయర్ వాసంతి సాహితి, ప్రముఖ మహిళా అడ్వకేట్ గాజుల పద్మజ, కె ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ నాగరత్న పాల్గొన్నారు. వాసంతి సాహితి మాట్లాడుతూ పిల్లలకు చరిత్ర గురించి చరిత్రలో పాల్గొన్న గొప్ప గొప్ప మహిళల జీవితాల గురించి వివరించి వారిని స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. లాయర్ పద్మజ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి పిల్లల భవిష్యత్తుకు మంచి బాటను వేసే దిశగా వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ నాగరత్నం మాట్లాడుతూ నేడు విద్యలో మగవారితో సమానంగా కొన్ని రంగాల్లో ఇంకా ఎక్కువగా మహిళలు దూసుకుపోతున్నారని మీరు కూడా వారిలాగే అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



కార్తీకమాసం బహుళ చవితిని పురస్కరించుకొని మంగళవారం అనంతపురం 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరములో జరిగిన శ్రీ సంకష్టహర చతుర్థి వ్రతము. నాయన మనోహర అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన విఘ్నేశ్వరుడు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

# టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

కదిరి టౌన్, మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో శ్రీవారి పవిత్రతకు ప్రతిష్టకు భంగం కలిగించేలా గత ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాలతో ముంతాజ్ హొటల్ పేరుతో ఫైవ్ స్టార్ హొటల్ నిర్మాణం చేపట్టారు. ఆ నిర్ణయాన్ని రద్దు చేస్తూ టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు రాయల్ పీపుల్స్ ఫ్రంట్ హిందూ ధార్మిక సంస్థల పోరాట సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద వారు టీటీడీ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఒక బోర్డును ఏర్పాటు చేసి హిందూ దేవాలయాల ను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు . కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఆర్.పి.ఎఫ్ కన్వీనర్ కుటాల లక్ష్మణ్, విశ్వహిందూ పరిషత్, బజరంగధల్ సభ్యులు ఆర్. సి. పుల్లయ్య సాయి కుమార్, రవికుమార్, రామకృష్ణ,




కృష్ణకాంత్, అరవింద్ ,సోమశేఖర్, రాజేంద్ర, గణేష్ నాయక్, రాయల్ పీపుల్స్ ఫ్రింట్ సభ్యులు కొత్త రమేష్ బాబు, రాజారామ్, నందిశెట్టి బాబు, ఆకుల హరిప్రసాద్, శివ కుమార్, చక్రి, లక్ష్మినరసప్ప, పెద్ది శెట్టి శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యంను కలిసిన నాయీ బ్రాహ్మణ నాయకులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం ను నాయీ బ్రాహ్మణ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బిసి కార్పొరేషన్ ద్వారా నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ కి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పాత్రికేయులతో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగటి కొత్తూరు ఓబులేసు, మంగలి మహాసభ జాతీయ కన్వీనర్ హరిప్రసాద్ మంగలి, ధర్మవరం మాల్యవంతం చలపతి, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు సోమనపల్లి ప్రసాద్, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు అజయ్ లు మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం లో బీసీలకు ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. కేవలం కార్పొరేషన్ లు ఏర్పాటు చేయడమే కానీ రుణాలు ఏమాత్రం మంజూరు చేయలేదని, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం లో బీసిల కు న్యాయం జరుగుతుందన్న నమ్మకం తమకు బలంగా ఉందన్నారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను త్వరితగతిన నియమించి నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి లకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే నూతనంగా నియమితులైన చైర్మన్ డైరెక్టర్ లకు అభినందనలు తెలిపారు. అనంతపురం జిల్లా నుంచి ఎంపికైన అనంతపురం కొండన్న, సింగనమల ఆదినారాయణలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ నారాయణస్వామి, రఘునాథ్, జయరాం, జగన్, రామాంజ నేయులు, సాయి గణేష్, బూస్పాటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిని పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి మేయర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి అధికారులతో కలిసి మంగళవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధుల కొరతతో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని తన సొంత నిధులు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. మరికొన్ని వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.వచ్చే సంక్రాంతి కి పూర్తి సేవలతో జిల్లాలోని నెంబర్ వన్ స్థానంలో ఉండాలని ఆయన కోరారు.అలాగే వైద్యులు, నర్సులు, ఆసుపత్రికి సి బ్బంది పని వేళలు కచ్చితంగా పాటించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధికి అన్ని రకాల ప్రోత్సాహకాలు

## ఉరవకొండలో ఐదో రోజు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు అన్ని రకాల ప్రోత్సాహాలను అందిస్తుందని, వాటిని అందిపుచ్చుకొని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గ్రంథాల య అధికారి మంగళవారం స్థానిక గ్రంథాలయంలో భారత తొలి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భారత ప్రధానిగా దివంగత ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. గ్రంథాలయ అధికారి వై ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తున్నారని చెప్పారు. రాజకీయంగా ఎన్నో పదవులను అలంకరించి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. అనేక వ్యాపార రంగాల్లో తమ వంతు పాత్ర పోషించి ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని, గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంచుకొని అభివృద్ధి పథంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంధాలయము నందు కూడా గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడమైనది. ఇందులో భాగంగా గ్రంధాయాధికారి పి.కమ్మన్న ఆధ్వర్యంలో నిర్వహించ బడ్డ సభా సమావేశం నకు ముఖ్య అతిథులుగా కృష్ణకుమారి హెడ్ మిస్సెస్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాల్గొన్నారు. స్వర్గీయ భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ గారి జన్మదినము పురస్కరించుకొని మహిళా దీనోత్సవముగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ సువిశాల భారత దేశానికి 17 సంవత్సరములపాటు ప్రధాన మంత్రి గా సేవలను అందించి భారత దేశానికి వన్నె తెచ్చారు అని కొనియాడారు. గ్రంధాలయాధికారి కమ్మన్న మాట్లాడుతూ ఇందిరాగాంధీ భారత దేశం లోని పేదరికం నిర్మూలనకు గరిభీ హటావో, బ్యాంకుల జాతీయకరణ, భారత పాకిస్తాన్ యుద్ధం లాంటి విషయములలో సహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం మహిళ అబల కాదు సబల అని నిరూపించింది అని కొనియాడారు. ఆమెను స్ఫూర్తి గా తీసుకొని మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహా గ్రంధాలయాధికారిని ఎమ్ హేమలత, రికార్డు అసిస్టెంట్ సి రాము, పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ హాస్పిటల్ నడపరాదు - ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

**- ప్రైవేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి**



గుంతకల్ల అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని స్థానిక బి టీ పక్కిరప్ప భవన్ నందు పత్రిక విలేకరులతో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీకృష్ణ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్నటువంటి డాక్టర్లు బయట ప్రైవేట్ క్లినిక్ ను నడుపుతున్నారు అదేవిధంగా పేద ప్రజలు విద్యార్థులు అందరు ప్రభుత్వ హాస్పిటల్ కి చూపించుకోవడానికి వస్తె ఆ పేషెంట్స్ యొక్క రిపోర్ట్ ను చూడకముందే వారి యొక్క ప్రైవేట్ క్లినిక్ లకు రెఫర్ చేసుకుంటున్నారు అక్కడ కూడా 1రూపాయి ఇవ్వవలసిన టాబ్లెట్ 10రూపాయలకు ఇస్తున్నారు 50రూపాయలు ఇవ్వవలసిన సెలన్ బాటిల్ రూ.130ల నుంచి రూ.200లకు అమ్ముకుంటున్నారు. అదేవిధంగా డాక్టర్ ఫీజు అని రూ.400ల నుంచి రూ.500లు, నర్సు ఫీజ్ అని రూ.500లు, బెడ్ ఫీజ్ అని రూ.700లు టోకెన్ ఫీజ్ రూ.200లు అని పేద ప్రజలనుంచి అక్రమంగా వసూలుచేస్తున్నారు. వీటి మీద వైద్య శాఖ మంత్రి అదేవింద అధికారులు ఈ ప్రైవేట్ హాస్పిటల్ ను విసిట్ చేసి వారి పై చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము లేని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాలకు స్వీకారం చుడుతము అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోద్ కుమార్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి శివనంద, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్, పట్టణ సహాయ కార్యదర్శి సమీర్, మల్ళీ, ఏఐవైఎఫ్ యశ్వంత్ పునీత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో

# ఇందిరాగాంధీ జయంతి వేడుకలు





**అనంతపురం మేజర్ న్యూస్ :** భారత దేశం మాజీ ప్రధాని, భారతరత్న గ్రహిత ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా మంగళవారం అనంతపురం రూరల్ మండలం, సోమల దొడ్డి గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే సాయి కుమార్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆల్ఫాన్యూమరిక్ పుస్తకాలు డిక్షనరీ ,స్టేషనరీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానఉపాధ్యాయులు , ఎన్ ఎస్ యు ఐ నాయకులు బండారు శివ, మురళి, మంజునాథ్, మహేష్ పాల్గొన్నారు.

# ఏపి ఇంటెలిజెంట్ ఎస్పీ సరితను కలిసిన డా.పత్తి హిమబిందు



గుంతకల్లు అర్బన్ న్యూస్ : ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్‌నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ అయిన గంప నాగేశ్వరరావు సూచనల మేరకు ఎపి ఇంటెలిజెంట్ ఎస్పీ సరిత ఐపిఎస్ లను వారి కార్యాలయము నందు గుంతకల్లు ఐసిఐ క్లబ్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శాఉలవాతో సత్కరించారు.

# పాఠశాల సముదాయ స్థాయి సమావేశం




కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రతి నెల నిర్వహించే సముదాయ స్థాయి సమావేశం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు కూడేరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ పర్యవేక్షణ గావించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి, మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో జ్ఞానం పెంపొందించుకోవడం ఎంతో ఆవశ్యకమైన పని తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో సముదాయ సమావేశాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతినెల నిర్వహించే కాంప్లెక్స్ స్థాయి సమావేశాలలో తప్పకుండా హాజరై బోధనలో వారు అవలంబించవలసిన నూతన పద్ధతులు, విధానాలు బోధనోపకరణాలను తప్పకుండా ప్రదర్శన చేసి వృత్తిపరమైన మెలకువలు నేర్చుకోవాలని మండల ఉపాధ్యాయులకు తెలియజేశారు. నూతన కార్యక్రమాలు అయిన టీచర్ నీడ్ అనాలసిస్ అనే కార్యక్రమం వలన ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు, ఏఏ విభాగాలలో శిక్షణ అవసరమో టీ యన్ ఏ ద్వారా తెలపవచ్చు అని అన్నారు.మరొక అతిథిగా విచ్చేసినమండల విద్యాశాఖ అధికారి 2 సాయి కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన వృత్తి చేపట్టకముందు వృత్తిపరమైన శిక్షణ తీసుకుంటారని ఆ తరువాత ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన అనంతరం నృత్యంతర శిక్షణలో భాగంగా ఈ కాంప్లెక్స్ స్థాయి సమావేశాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, క్లస్టర్ రిసోర్స్ పర్సనల్ వెంకటరమణ, ఆదిలక్ష్మి, శివ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి శాఖా గ్రంథాలయం నందు మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలో 6వ రోజు తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళలు వారి అభ్యున్నతి పై సెమినార్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న వీర వనిత లు ఝాన్సీ లక్ష్మీబాయి సరోజినీ నాయుడు మొదలగు వారి గురించి మననం చేసుకోవడము జరిగింది. మహిళలు అన్ని రంగాలలో ఇంకా ముందుకు రావాలని మహిళల అభివృద్ధి చెంది తేనే దేశం ప్రగతి పథంలో ముందుకు పోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి ఆదినారాయణ స్వామి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, బి వెంకటరామయ్య రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్, ఎస్ వీరారెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఎస్ ఆర్ ప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ ఏ.జీ.ఎం. గ్రంథాలయ అధికారి బి రవికుమార్ నాయుడు, గ్రంథాలయ పాఠకులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు, ప్రజలు పాల్గొన్నారు.

